# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

హైదరాబాద్
సోమవారం
16-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 257
పేజీలు : 12

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, సోమవారం, తిథి : విదియ తె.12.32 వరకు, నక్షత్రం: స్వాతి, సా:07.35 వరకు, వర్జ్యం: తె.01.24-03.04 వరకు, దుర్ముహూర్తం: మ.02.44-03.30 వరకు, రాహుకాలం: ఉ.07.40-09.07 వరకు




## ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీకి నాలుగో ఫ్లైట్

స్వదేశానికి మరో 274 మంది రాక 2

# బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల

# మళ్లీ విజయం మనదే..



## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు

- పేదలకు 'కేసీఆర్ బీమా'..
- ఆసరా పింఛన్లు 5వేలకు పెంపు..
- అర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400లకే గ్యాస్ సిలిండర్!
- ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15లక్షలకు పెంపు
- దళిత బంధు, రైతు బీమా కొనసాగింపు
- ప్రతి పాలసీని యథావిధిగా కొనసాగిస్తాం.. తేల్చిచెప్పిన సీఎం కేసీఆర్
- 90 శాతం పథకాలు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించనవే..
- మైనార్టీల బడ్జెట్‌ను పెంచుతాం..
- పదేండ్లలో ఒక్క సందర్భంలో కూడా అరాచకాలు లేవు : కేసీఆర్
- గిరిజనులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు..
- బీసీ వృత్తులను గౌరవించాం సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

- 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత
- మిగతా వారికి నేడు బీ-ఫారాలు అందిస్తాం
- ఒక్కో అభ్యర్థికి రెండు బీ-ఫారాలు అందజేశాం : సీఎం కేసీఆర్
- ఒక్కొక్కరికీ రూ.40 లక్షల చెక్కు అందజేత



బీఆర్ఎస్ పార్టీయే మళ్లీ అధికారంలోకి వస్తుంది.. మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తాం.. అన్ని వర్గాల పరిగణనలోకి తీసుకున్నాం.. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తొలి నుంచి తమ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.. గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టాం.. ఈసారి కూడా అలాగే చేస్తాం.. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత మదే...
– సీఎం కేసీఆర్



## రౌతెందో.. రత్నమేందో తెల్సుండ్రి

- దళితులు నేటికి పేదలేనా సిగ్గుచేటు
- నాడు కటిక చీకట్లు.. నేడు పంటలతో కలకల
- హుస్నాబాద్ గెలుపు బీఆర్ఎస్‌కు నాంది కావాలి
- పారిశ్రామిక రంగంలో మనకేవరు పోటీ లేరు
- కంటి నిండా నిద్ర, కళ్లాల నిండా వడ్లు
- ఒక్క చాన్స్ అంటున్న పార్టీకి పది చాన్స్‌లిచ్చాం
- గౌరవెల్లిని పూర్తి చేసే బాధ్యత నాదే
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

వివరాలు.. 7లో

# కాంగ్రెస్ హామీలను కాపీ కొట్టిన కేసీఆర్



కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లనే బీఆర్ఎస్ కాపీ కొట్టింది. కాంగ్రెస్ ప్రకటించినవి అసాధ్యమని బీఆర్ఎస్ విమర్శించింది. కాంగ్రెస్ 6 గ్యారంటీలనే ఇప్పుడు కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టారు. ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారు. ఆలోచనలు క్షీణించిన కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సాధ్యమే అని ఇవాళ కేసీఆర్ రాజముద్ర వేశారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హతను బీఆర్ఎస్ నేతలు కోల్పోయారు. కాంగ్రెస్ చెప్పినవి అసాధ్యమంటూనే కొంచెం పెంచి బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టారు. – రేవంత్‌రెడ్డి

- సొంతంగా ఆలోచన చేసే శక్తిని కేసీఆర్ కోల్పోయారు
- 6 గ్యారంటీలను చూడగానే కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చి అజ్ఞాతంలోకి వెళ్లారు
- కేసీఆర్ పూర్తిగా ఫాంహౌస్‌లోనే విశ్రాంతి తీసుకోవాలి
- 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. 51 మందికే బీ ఫారాలు ఎందుకు ఇచ్చారు? : రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ సొంతంగా ఆలోచించే శక్తిని కోల్పోయారని ఎద్దేవా చేశారు. ఇతర ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టేందుకే కేసీఆర్ సమయం సరిపోతోందని మండిపడ్డారు. కేసీఆర్ పూర్తిగా ఫాంహౌస్‌లోనే విశ్రాంతి తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను చూడగానే కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చి అజ్ఞాతంలోకి వెళ్లారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ..మిగతా 2లో



## మన టెక్నాలజీని అమెరికా అడిగింది

- కలలు కనడం అత్యంత శక్తివంతమైన సాధనం
- అంతరిక్ష సాంకేతికతలో భారత్‌ను మరింత శక్తిమంతం చేసే దిశగా.. రాకెట్లు, ఉపగ్రహాల తయారీకి ముందుకు రావాల్సిందిగా ప్రజలను ఆహ్వానిస్తున్నాం
- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

2




## గెలుపే లక్ష్యంగా..

- తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్ అభ్యర్థుల జాబితా విడుదల
- అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్పీడ్ పెంచిన కాంగ్రెస్
- 55 మందితో కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- కాంగ్రెస్, సీపీఐ పొత్తు.. రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ రెడీ

07

## 18 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర..

- కొండగట్టు నుంచి ప్రారంభం
- ప్రతిరోజు మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కొనసాగేలా కార్యాచరణ

వివరాలు.. 7లో



## ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు..

భయంతో జనం పరుగులు! 2

## నితీష్ కుమార్ దేశానికి రెండో గాంధీ

- పట్నాలో వెలిసిన పోస్టర్లు
- మహాత్మా గాంధీని కించపరచడం మానుకోవాలని ఆర్జేడీ నేత

2

**మంచిమాట**

నీ విజయానికి అడ్డుపడేది నీలోని ప్రతికూల ఆలోచనలే కింద పడ్డామని ప్రయత్నం ఆపితే చేసే పనిలో ఎప్పటికీ విజయం సాధించలేవు.

**శుభోదయం**



## మహారాష్ట్రలో ఘోరం..

- మినీ బస్సును ఢీకొన్న కంటైనర్
- 12 మంది మృతి..
- 23 మందికి గాయాలు

2



## కేసీఆర్‌ను ఓడించడమే నా ధ్యేయం

- కేసీఆర్‌ను ఓడించే సత్తా బీజేపీకి మాత్రమే ఉంది..
- జన గర్జన సభను విజయవంతం చేయాలి
- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్

**జమ్మికుంట, అక్టోబర్ 15 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఓడించడమే తన ధ్యేయమని బిజెపి తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న 'భారతీయ జనతా పార్టీ జనగర్జనసభ 'ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న జనగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న తెలంగాణ గడ్డమీద జరుగనున్న ఎన్నికలకు బిజెపి సంసిద్ధంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ..మిగతా 2లో

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై



- బీఆర్ఎస్‌కు రాజీనామా అందుకే.. బాలసాని క్లారిటీ
- బీఆర్ఎస్ నేత బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్‌లో చేరిక

వివరాలు.. 2లో

## ప్రజలు రానున్న ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

- ప్రభుత్వ వైఫల్యాలు, తప్పిదాల, అసమర్థత కారణంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహల్లో మునిగి పోయారు
- కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి

7





# మళ్లీ విజయం మనదే

హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): గతంలో అమలు చేసిన ప్రతి పాలసీని యథావిధిగా కొనసాగిస్తాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాల కొనసాగింపు విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని, సందర్భోచితంగా పథకాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఆదివారం మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో అనేక విషయాల్లో అగమ్యగోచర పరిస్థితులు ఉండేవి. సాగు, తాగునీరు లేక కరువులతో అల్లాడుతూ, బతుకుదెరువు కోసం దేశం నలుమూలలా లక్షలాది మంది తెలంగాణ బిడ్డలు వలస పోయేవారు. నాడు కరెంట్ లేదు, ఇరిగేషన్ సౌకర్యం లేదు. అలాంటి పరిస్థితుల్లో ఒక రెండు, మూడు మాసాల పాటు ఆర్థిక నిపుణులతో మేధోమదన చర్చలు జరిపాం అని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ క్యారెక్టర్ ఏంటంటే.. మేనిఫెస్టోల రూపంలో, ఎన్నికల ప్రణాళిక రూపంలో చెప్పింది 10 శాతం మాత్రమే అని కేసీఆర్ పేర్కొన్నారు. కానీ ఆచరణ రూపంలో, స్వీయ అనుభవాలను, ప్రజల అవసరాలను బట్టి.. 90 శాతం పథకాలను రూపకల్పన చేసుకున్నాం. కల్యాణలక్ష్మి, రెసిడెన్షియల్ పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు, విదేశీ విద్యా స్కాలర్షిప్స్ వంటి వాటిని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలు చేశాం. ఇలా 90శాతం పథకాలు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించనవే ఎక్కువగా ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దళితులు, గిరిజనుల, మైనార్టీలు, 50శాతం జనాభా ఉన్న బీసీ కులాల ప్రజల అవసరాలు, ఆశలను దృష్టిలో పెట్టుకుని పని చేశామని కేసీఆర్ తెలిపారు. 10 ఏండ్లు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీల కోసం రూ.970కోట్లు ఖర్చు పెడితే.. తాము తొమ్మిదిన్నరేండ్లలో రూ.12వేలకోట్లు ఖర్చు పెట్టాం. మైనార్టీల విషయంలో మేనిఫెస్టోలో ప్రకటించకుండానే, ఆ పెద్దలతో మాట్లాడుతూ అనేక అభివృద్ధి పథకాలను అమలు చేసి ముందుకు తీసుకెళ్లామని సీఎం స్పష్టం చేశారు. మైనార్టీల బడ్జెట్ను పెంచుతాం. మైనార్టీల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా తీర్చుదిద్దబోతున్నాం. పదేండ్లలో ఒక్క సందర్భంలో కూడా అరాచకాలు, మతకల్లోలాలు, వేధింపులు లేకుండా అందరి పండుగలను గౌరవిస్తూ, ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తూ చాలా చక్కగా నిర్వహించుకున్నాం అని కేసీఆర్ పేర్కొన్నారు. సెక్యూలర్ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాం. ఈ మధ్యనే రెండు పండగులు.. వినాయక చవిత, మిలాద్ నబీ కావొచ్చు. చిన్న చిన్న అవంతరాలు ఏర్పడే అవకాశం ఉందని మిలాద్ నబీని పోస్టుపోన్ చేసి గొప్పగా నిర్వహించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారు. ఈ తెలంగాణ సమాజాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో సహకరించిన అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు కేసీఆర్. మంచి విలువలను బీఆర్ఎస్ పార్టీ నెలకొల్పింది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో దళితుల గురించి ఆలోచించలేదు. ఒక వేళ ఆలోచన చేసి ఉంటే ఈపాటికి దళితుల పరిస్థితులు మారిపోయేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా దళితబంధు కింద రూ. 10 లక్షల ఇస్తున్నాం. దళిత సమాజం బాగుపడే వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. గిరిజనులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. తండాలను, గూడేలను గ్రామపంచాయతీలుగా చేశాం అని కేసీఆర్ గుర్తు చేశారు. గిరిజన గూడెంలో, లంబాడీ తండాలో చక్కని అభివృద్ధి సాధిస్తున్నాం. పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా.. పోడు సందర్భంగా జరిగిన ఘర్షణల కేసులు ఎత్తివేశాం. రైతుబంధు, రైతుబీమా కల్పించాం. గిరిజన సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తున్నాం. వారికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చింది. వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతంది అని కేసీఆర్ తేల్చిచెప్పారు. బీసీ వృత్తులను వారిని గౌరవించాం అని కేసీఆర్ పేర్కొన్నారు. కాలేజీలు, స్కాలర్షిప్ల అందిస్తున్నాం. గొర్రెల, చేపల పెంపకం అమలు చేశాం. ఒకప్పుడు 16 వేల గొర్రెలు దిగుమతయ్యే పరిస్థితి. ఈనాడు మాంసం ఉత్పత్తిలో, గొర్రెల ఎగుమతిలో నంబర్ వన్ స్థానానికి ఎదిగాం. చేప పిల్లలను ఉచితంగా అందించాం. ఈ కార్యక్రమంతో వారు ఆర్థికంగా ఎదిగారు. బీసీల్లోని కుల వృత్తుల వారికి కుటుంబానికి లక్ష చొప్పున కూడా అందించాం. భవిష్యత్లో ఈ కార్యక్రమాలన్నీ యథావిధిగా కొనసాగుతాయి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## సీఎం కేసీఆర్ ప్రకటించిన కీలక హామీలివే..

కేసీఆర్ బీమా – ప్రతి ఇంటికి ధీమా: తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసీ ద్వారా రూ.5లక్షల జీవిత బీమా. దీనిద్వారా దాదాపు 93 లక్షల కుటుంబాలకు లబ్ది.

ఆసరా పింఛను రూ.5,016కి పెంపు. ప్రస్తుతం రూ.2,016 ఇస్తుండగా.. తొలి సంవత్సరంలో రూ.3,016కు పెంచుతారు. ఏటా రూ.500ల చొప్పున ఐదేళ్లలో రూ.5,016 ఇస్తారు.

దివ్యాంగులకు పింఛను రూ.6వేలకు పెంపు. దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంపు. ఏటా రూ.300ల చొప్పున పెంచుతాం.

ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15లక్షలకు పెంపు

సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేలు చొప్పున భృతి చెల్లిస్తాం.

అర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్. ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15లక్షల వరకు ఆరోగ్య బీమా.

రైతు బంధు సాయం మొత్తాన్ని రూ.16వేలకు దశల వారీగా పెంచుతాం. తొలి ఏడాది సాయాన్ని రూ.12వేల వరకు పెంపు.

పవర్ పాలసీ, అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటినీ యథాతథంగా కొనసాగిస్తాం. ఇంకా అవసరమైన ఉద్దీపనలు ఏయే రంగాల్లో అవసరమో వాటిని కూడా చేసుకుంటూ ముందుకు సాగుతాం.

ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుందని బలంగా విశ్వసిస్తున్నాం. మేం ఇచ్చే ఈ హామీలను మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆరు, ఏడు నెలల్లో అమలు చేస్తాం.

'తెలంగాణ అన్నపూర్ణ' పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తాం.

దళిత బంధు, రైతు బీమా కొనసాగింపు.

గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగింపు. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని పథకాలు తెస్తాం.

లంబాడీ తండాలు, గోండు గూడేలను పంచాయతీలను చేస్తాం.

అగ్రవర్ణాల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల.

మహిళా సంఘాలకు స్వశక్తి భవనాలు.

రాష్ట్రంలో అనాథల కోసం ప్రత్యేక పాలసీ.

ప్రభుత్వ ఉద్యోగుల ఓపీఎస్ కోసం కమిటీ ఏర్పాటు.

## బీ–ఫారాలు అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు..

హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే బీఆర్ఎస్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ–ఫారాలు అందించారు. తెలంగాణ భవన్‌లో 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ–ఫారాలు అందజేశారు. ఒక్కో అభ్యర్థికి రెండు బీ–ఫారాలు అందిస్తున్నట్లు కేసీఆర్ తెలిపారు. మిగతా వారికి నేడు బీ–ఫారాలు అందిస్తామన్నారు. కేసీఆర్ తరపున గంప గోవర్దన్, మంత్రి ప్రశాంత్ రెడ్డి తరపున ఎమ్మెల్సీ కవిత బీ–ఫారమ్ అందుకున్నారు. ఉమ్మడి మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ–ఫారాలు అందజేశారు. బీఫామ్లతో పాటు ఒక్కొక్కరికీ రూ.40 లక్షల చెక్కును అందజేశారు.

1. కోనేరు కోనప్ప
2. దుర్గం చిన్నయ్య
3. దివాకర్ రావు
4. కోవా లక్ష్మీ
5. భూక్య జాన్సన్ నాయక్
6. జోగు రామన్న
7. అనిల్ జాదవ్
8. ఇంద్రకరణ్ రెడ్డి
9. విఠల్ రెడ్డి
10. కె.చంద్రశేఖర్ రావు
11. షకీల్
12. హనుమంత్ షిండే
13. పోచారం శ్రీనివాస్ రెడ్డి
14. జే సురేందర్
15. బి.గణేష్ గుప్తా
16. బాజిరెడ్డి గోవర్దన్
17. వి.ప్రశాంత్ రెడ్డి
18. పట్నం నరేందర్ రెడ్డి
19. ఎస్ రాజేందర్ రెడ్డి
20. డాక్టర్ సి.లక్ష్మారెడ్డి
21. ఎ.వెంకటేశ్వర్ రెడ్డి
22. వి.శ్రీనివాస్ గౌడ్
23. సీహెచ్ రాంమోహన్ రెడ్డి
24. ఎస్.నిరంజన్ రెడ్డి
25. బి.కృష్ణమోహన్ రెడ్డి
26. మర్రి జనార్దన్ రెడ్డి
27. గువ్వల బాలరాజు
28. జైపాల్ యాదవ్
29. అంజయ్య యాదవ్
30. బి హర్షవర్దన్ రెడ్డి
31. పద్మాదేవేందర్ రెడ్డి
32. ఎం భూపాల్ రెడ్డి
33. చంటి క్రాంతి కిరణ్
34. జి మహిపాల్ రెడ్డి
35. కె ప్రభాకర్ రెడ్డి
36. రేగా కాంతారావు
37. హరిప్రియ నాయక్
38. పువ్వాడ అజయ్ కుమార్
39. కె ఉపేందర్ రెడ్డి
40. ఎల్ కమల్ రాజ్
41. బానోత్ మదన్ లాల్
42. వనమా వెంకటేశ్వరరావు
43. సండ్ర వెంకట వీరయ్య
44. నాగేశ్వరరావు
45. తెల్లం వెంకట్రావు
46. పైళ్ల శేఖర్ రెడ్డి
47. కే తారక రామారావు
48. పల్లా రాజేశ్వర్ రెడ్డి
49. టి హరీష్ రావు
50. ఏ జీవన్ రెడ్డి
51. బాల్క సుమన్

## కాంగ్రెస్ హామీలను కాపీ కొట్టిన కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారని మండిపడ్డారు. సొంతంగా ఆలోచన చేసే శక్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోల్పోయారని ఎద్దేవా చేశారు. ఇతర ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టేందుకే కేసీఆర్ సమయం సరిపోతోందని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ తొలి జాబితాపై రేవంత్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నికల కమిటీ ఎంపిక చేసిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించగానే కేసీఆర్ తన అభ్యర్థులకు బీ ఫారాలు ఇచ్చారని ఎద్దేవాచేశారు. 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. 51 మందికే బీ ఫారాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించినవి అసాధ్యం అని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మేనిఫెస్టోలో ఎలా పెట్టారని రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారని.. ఇప్పుడు ఆలోచనలు క్షీణించిన ఆయన.. కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సాధ్యమే అని ఇవాళ కేసీఆర్ రాజముద్ర వేశారని తెలిపారు. కాంగ్రెస్ను విమర్శించే అర్హతను బీఆర్ఎస్ నేతలు కోల్పోయారని చెప్పారు. కాంగ్రెస్ చెప్పినవి అసాధ్యమంటూనే కొంచెం పెంచి బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 9 ఏళ్లలో దోచుకున్న రూ.లక్ష కోట్లతో జాతీయ రాజకీయాలు చేస్తానని తిరిగింది ఎవరు? అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో తాము డబ్బు, మద్యం పంపిణీ చేయమని ప్రమాణం చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ కూడా డబ్బు, మద్యం పంచదని కేసీఆర్ ప్రమాణం చేస్తారా? అని ప్రశ్నించారు. ఈనెల 17న అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి ప్రమాణం చేస్తానని.. అదేవిధంగా కేసీఆర్ కూడా అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఈనెల 17న మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణం చేసేందుకు రావాలని కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పింఛన్లు ప్రతినెల 1వ తేదీన ఇవ్వాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. జీతాలు, పింఛన్లు నవంబర్ 1న ఇస్తే.. మేనిఫెస్టో అమలు చేస్తారని తాము నమ్ముతామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ ఎప్పుడో చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. కేసీఆర్‌కు ఎక్స్‌పేయిర్ డేట్ అయిపోయిందని.. ఆలోచనా శక్తి నశించిన కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. కేసీఆర్ పూర్తిగా ఫాంహౌస్‌లోనే విశ్రాంతి తీసుకోవాలని రేవంత్‌రెడ్డి సలహా ఇచ్చారు.

## ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : దేశ రాజధానిఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. అక్టోబర్ 3న తీవ్ర భూప్రకంపనలు రాగా.. తాజాగా ఆదివారం సాయంత్రం ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో భూప్రకంపనలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ మధ్యాహ్నం సమయంలో ఢిల్లీ–ఎన్సీఆర్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు భూమి బలంగా కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. భయంతో జనం తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన వీడియోలను పలువురు నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. ఈ సాయంత్రం 4.08గంటల సమయంలో ఢిల్లీ పొరుగున ఉన్న హరియాణాలోని ఫరీదాబాద్‌లో భూకంప తీవ్రత రిక్టర్స్కేలుపై 3.1గా నమోదైనట్టు జాతీయ భూకంప కేంద్రం పేర్కొంది.

## మహారాష్ట్రలో ఘోరం..

ముంబయి, అక్టోబర్ 15 : మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీ నగర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై మినీ బస్సు కంటైనర్‌ను ఢీకొనడంతో కనీసం 12 మంది మరణించారు. 23 మందికి పైగా గాయపడ్డారు. ప్రైవేట్ బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసు అధికారి తెలిపారు. జిల్లాలోని వైజాపూర్లోని ఎక్స్‌ప్రెస్‌వే ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రదేశం ముంబైకి 350 కిలోమీటర్ల దూరంలో ఉంది. బస్సు డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడని, దీంతో బస్సు కంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిందని పోలీసు అధికారి తెలిపారు.

# మన టెక్నాలజీని అమెరికా అడిగింది

చెన్నై, అక్టోబర్ 15 : చంద్రయాన్–3 విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ సరికొత్త చరిత్రను లిఖించింది. అంతకుముందే 'చంద్రయాన్–3' అభివృద్ధి కార్యకలాపాలను పరిశీలించిన అమెరికా అంతరిక్ష నిపుణులు.. సంబంధిత సాంకేతికతను తమతో పంచుకోవాలని కోరినట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. కాలం మారిందని.. భారత్ సైతం అత్యుత్తమ పరికరాలు, రాకెట్లను తయారు చేయగలదన్నారు. అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటుకు ద్వారాలు తెరిచారని చెప్పారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా డా.ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి సోమనాథ్ ప్రసంగించారు. 'చంద్రయాన్–3' వ్యోమనౌకను రూపొందించిన అనంతరం నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీ నిపుణులను ఆహ్వానించాం. మేం వారికి చంద్రయాన్–3 గురించి వివరించాం. దీన్ని ఎలా రూపొం దించాం? ఇంజినీర్లు ఏ విధంగా కష్టపడ్డారు? చంద్రుడిపై ఏ విధంగా ల్యాండ్ చేయనున్నాం? తదితర విషయాలు చెప్పాం. అంతా బాగానే జరుగుతుందంటూ వారు సమాధానమిచ్చారు. మన శాస్త్రీయ పరికరాలను పరిశీలించి.. అవి చాలా తక్కువ ఖర్చుతో, నిర్మాణానికి సులభంగా, అత్యాధునిక సాంకేతికతతో ఉన్నాయన్నారు. వాటిని ఎలా రూపొం దించారు? ఈ సాంకేతికతను అమెరికాతో ఎందుకు పంచుకోకూడదు? అని అడిగారు' అని సోమనాథ్ గుర్తుచేసుకున్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌ను మరింత శక్తిమంతం చేసే దిశగా.. రాకెట్లు, ఉపగ్రహాల తయారీకి ముందుకు రావాల్సిందిగా ప్ర జలను ఆహ్వానిస్తున్నాం. చెన్నైలో అగ్నికుల్, హైదరాబాద్‌లో స్కైరూట్ సంస్థలు రాకెట్లను నిర్మిస్తున్నాయి. ఇలా దేశంలో ఐదు కంపెనీలు రాకెట్లు, ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయి' అని సోమనాథ్ చెప్పారు. 'చంద్రయాన్–3 విజయవంతమైన సమయంలో.. జాబిల్లిపైకి భారతీయుడిని ఎప్పుడు పంపుతారని ప్రధాని మోదీ అడిగారు. ఇక్కడ కూర్చున్న మీలోనే కొందరు ఆ పని సాధిస్తారు. ఆ రాకెట్ను డిజైన్ చేస్తారు' అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 'చంద్రయాన్–10' సమయంలో మీలోనే ఒకరు రాకెట్లో జాబిల్లిని చేరుకుంటారని.. అందులో చాలావరకు మహిళ వ్యోమగామే ఉండొచ్చన్నారు. చంద్రుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన చంద్రయాన్–3.. ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా, అప్పటి సోవియట్ యూనియన్, చైనాల తర్వాత చంద్రుడిపై ల్యాండింగ్ ఘనతను సాధించిన నాల్గో దేశంగా భారత్ నిలిచింది. ఇదిలా ఉండగా.. జేపీఎల్ అనేది నాసా నిధులు సమకూర్చే ఓ పరిశోధనాభివృద్ధి కేంద్రం. సంక్లిష్టమైన రాకెట్ మిషన్లను అభివృద్ధి చేయడంలో ఇక్కడి నిపుణులు నిమగ్నమై ఉంటారు. అమెరికాలోని కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దీని నిర్వహణ బాధ్యతలు చూస్తుంది.

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై

ఖమ్మం, అక్టోబర్ 15 (మనం న్యూస్): బీసీలకు జరిగిన అవమానం కోసం రాజీనామా చేశానని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. నా ఆత్మభిమానం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సార్లు అవమానించారని అన్నారు. అధిష్టానంకు చెప్పుకుంటే పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా ఎన్నో అవమానాలు భరించానని అన్నారు. అధికార మదంతో ఆఖీ నాయకులు ప్రవర్తించారని అన్నారు. మావోయిస్టు ప్రాంతంలో కష్టపడి పనిచేశానని అన్నారు. తాతా మధు పెద్ద పుడింగా అంటూ మండిపడ్డారు. పార్టీ కోసం పనిచేసిన నన్ను పక్కన పెట్టి పుడింగికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కటేమిటి చాలా అవమానాలు జరిగాయన్నారు. భద్రాచలం ఇంచార్జి నుంచి తొలగించడానికి కారణం చెప్పలేదు కాబట్టే రాజీనామా చేస్తున్నానని అన్నారు. పుడింగి సంగతేంటో రాబోయే ఎన్నికల్లో అక్కడే చూస్తానని అన్నారు. బీసీ లకు జరిగిన అవమానం కోసం రాజీనామా చేశానని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంతమంది బీసీ లకు పదవులిచ్చారో చెప్పాలి? అని ప్రశ్నించారు. పొన్నాల లక్ష్మయ్యను ఆహ్వానిస్తావ్.. మమ్మల్ని అవమణిస్తావా కేటీఆర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపారు. బాలసాని లక్ష్మీనారాయణ 1987లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగారు. ఖమ్మం అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ తరపున రెండుసార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2009లో టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా భద్రాచలం బీఆర్ఎస్ ఇన్చార్జి పదవి నుంచి తప్పించడంతో బాలసాని లక్ష్మీనారాయణ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 2009లో టీడీపీ నుంచి తొలిసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2015లో ఖమ్మం స్థానిక సంస్థ నుంచి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి సీపీఐ అభ్యర్థి పువ్వాడ నాగేశ్వర్‌రావుపై 31 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2018లో శాసనసభలో పబ్లిక్ ఎస్టిమేట్స్ కమిటీ (పీఈసీ) సభ్యుడిగా ఉన్న ఆయన.. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరనున్న సంగతి తెలిసిందే.

మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చలు సఫలం అయ్యాయి. బాలసానిని కాంగ్రెస్‌లోకి స్వాగతం పలుకుతున్నామని పొంగులేటి శ్రీ నివాసరెడ్డి తెలిపారు.

గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేశారని పొంగులేటి శ్రీ నివాసరెడ్డి మండిపడ్డారు. సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ గెలుపును ఎవరూ అపలేరని చెప్పారు. టిఎస్పిఎస్సీ నోటిఫికేషన్లు హడావుడిగా ఇచ్చి పేపర్లు లీక్ చేసి నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. బాలసాని తనతోనే ప్రయాణం చేశారని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కళ్ల ముందే ఒక చరిత్ర కనిపిస్తోందని చెప్పారు. 40సంవత్సరాలుగా జిల్లా ప్రజలు చూస్తున్నారు..తమ ఆలోచన ప్రజా దృక్పథమే అని అన్నారు. రాజకీయ యుద్ధంలో ఏది న్యాయం .. ఏది ధర్మమో ప్రజలే ఆలోచన చేయాలని అన్నారు. ప్రజల కష్టాలు తీర్చే పరిపాలన కోసం కాంగ్రెస్‌లోకి వచ్చామని చెప్పారు.

## ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీకి నాలుగో ఫ్లైట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : హమాస్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇజ్రాయెల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ అజయ్ విజయవంతంగా కొనసాగుతున్నది. తాజాగా నాలుగో విమానం ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీకి చేరుకుంది. ఆ విమానంలో 274 మంది భారతీయులు స్వదేశానికి వచ్చారు. పాలస్తీనాలోని హమాస్ మిలిటెంట్ గ్రూప్ ఇటీవల ఇజ్రాయెల్పై మెరుపుదాడికి పాల్పడింది. ఒకేసారి 5 వేల రాకెట్లను ప్రయోగించింది. ఈ దాడివల్ల ఇజ్రాయెల్లో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి ప్రతిదాడులకు దిగింది. ఈ యుద్ధం రెండువైపులా వేల మందిని బలిగొంటున్నది.

## కేసీఆర్‌ను ఓడించడమే నా ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పి.. నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశ సందర్భంలోనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో లక్షలాదిమంది సమక్షంలో ఎనౌన్స్ చేయడం కూడా జరిగిందన్నారు. అప్పటినుండి నేటి వరకు జిల్లా కమిటీలు, మండల కమిటీలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు దీనికి అనుబంధంగా ఉన్న మోర్చాలు, అన్ని కమిటీలు వేసుకొని గ్రామ గ్రామాన ప్రచారం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గస్థాయిలో, పార్లమెంటు స్థాయిలో ఇన్చార్జిలను వేసుకొని పని చేస్తున్నామన్నారు. స్వయంగా కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు, 119 నియోజకవర్గాలకు 119 మంది శాసనసభ్యులు ఇన్చార్జిలతో కట్టుదిట్టంగా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. చాప కింద నీరు లాగా భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం అనేక క్షేత్రాలు గొప్పగా పనిచేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆర్టిఫిషియల్‌గా హైప్ చేసి గెలిపించాలని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసిఆర్ నీ ఓడగొట్టే సత్తా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని ప్రజలు బలంగా నమ్ముతున్నారని, ఆ దిశగానే ప్రజలు బిజెపిని ఆశీర్వదించి ఘన విజయం అందించనున్నారని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దఫా ఈ గడ్డమీద మరొకసారి గతంలో వచ్చిన మెజారిటీనీ తలదన్నే పద్ధతిలో గెలిపించాలని ప్రజల భావిస్తున్నారన్నారు. ఇంటికి ఒకరు తరలివచ్చి ఈ సభను దిగ్విజయం చేసి, తనను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, నాయకులు ఆకుల రాజేందర్, కంకణాల సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎగ్గేటి హరీష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నితీష్ కుమార్ దేశానికి రెండో గాంధీ

పట్నా, అక్టోబర్ 15 : బిహార్ సీఎం నితీష్ కుమార్‌ను దేశానికి రెండో గాంధీగా పేర్కొంటూ పట్నాలో ఆదివారం పలు పోస్టర్లు దర్శనమిచ్చాయి. జేడీ(యూ) నేతలు ఏర్పాటు చేసిన ఈ పోస్టర్లపై హాట్ డిబేట్ సాగుతోంది. నితీష్ కుమార్ దేశానికి సమానత్వ పాఠం బోధించారని పోస్టర్‌లో ప్రశంసలు గుప్పించారు. సామాజిక సంస్కరణల కోసం బిహార్ సీఎం నితీష్ ఎన్నో చర్యలు చేపట్టారని, మహాత్మా గాంధీ బాటలో ఆయన నడుస్తున్నారని జేడీయూ నేతలు చెబుతున్నారు. నితీష్ కుమార్‌ను రెండో గాంధీగా అభివర్ణిస్తున్న పోస్టర్లపై ఇతర పార్టీలు స్పందించాయి. నితీష్ కుమార్ భక్తులు ఈ పోస్టర్లు అతికించారని, కానీ నితీష్ భక్తులు మహాత్మా గాంధీని కించపరచడం మానుకోవాలని ఆర్జేడీ నేత శివానంద్ తివారీ పేర్కొన్నారు. గాంధీ వంటి మహానుభావులు వేయేండ్లకు ఒకరు మాత్రమే పుడతారని అన్నారు. నితీష్ కుమార్ పోస్ట్ బీజేపీ కూడా విమర్శలు గుప్పించింది. నితీష్ కుమార్ను మహాత్మా గాంధీతో పోల్చడం శోచనీయమని బీజేపీ రాష్ట్ర శాఖ ప్రతినిది కుంతల్ కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా లాలూ ప్రసాద్ యాదవ్ను వ్యతిరేకించిన నితీష్ ప్రధాని పదవి కోసం ఇప్పుడు ఆయన ఒడిలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. దేశ రాజకీయాల్లో నితీష్ కుమార్ అత్యంత అవకాశవాదని ఆరోపించారు.



## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్



కొండపాక, అక్టోబర్ 15, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామ పంచాయతీ సిబ్బంది ముగ్గురు మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం జగదేవ్‌పూర్ ఎంపిడిఓను కలిసి మరణించిన వారి ఒక్కొక్కరి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా నాయకులు పర్శరాములు, అభిలాష్, కరుణాకర్, రాంరెడ్డి, బాల్‌నారాయణ, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేస్తూనే ఉన్నాం... సీఎం కేసీఆర్ గుర్తించాలి

- మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం



చేర్యాల, అక్టోబర్ 15, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవ చేస్తూనే ఉన్నామని, మూడు సంవత్సరాల నుండి తన కుమారుడు కిరణ్‌కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాడని, ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ గుర్తించాలని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే నాగపురి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండి నేడు అన్ని కోల్పోయి వెలవెలబోయిందన్నారు. గత 32 రోజులుగా రెవెన్యూ డివిజన్ కోసం ఇక్కడి ప్రాంత ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేశారని, సీఎం కేసీఆర్ వెంటనే గుర్తించి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. గత 50 సంవత్సరాలుగా రాజకీయంలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న తమ కుటుంబాన్ని గుర్తించకుండా స్థానికేతరుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని తీసుకువచ్చి ఇక్కడి ప్రాంతంలో నిలబెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. వారి వెంట గాల్‌రెడ్డి ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోతి విజయ్



చేర్యాల, అక్టోబర్ 15, మనం న్యూస్: నేడు జనగామలో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోతి విజయ్ కోరారు. ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జనగామలో సీఎం కేసీఆర్ జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేపట్టబోయే ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజయ్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతులను ఆదుకునే పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే అన్నారు.

## సామాన్యులపై వరాల జల్లు

- బిఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల శ్రేణుల సంబరాలు



బెజ్జంకి, అక్టోబర్ 15, మనం న్యూస్: సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన బిఆర్ఎస్ మేనిఫెస్టో సామాన్య ప్రజలపై వరాల జల్లు కురిపించినట్లుగా ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు పథకం కింద అందించే ప్రయోజనాన్ని పెంచి రైతుబంధు రూ 16 వేలకు పెంచారని, దీని వల్ల చాలా మంది అన్నదాతలకు ఊరట కలుగుతుందని, మార్చి తర్వాత రూ. 12 వేలు, క్రమంగా పెంచుతూ ఐదవ సంవత్సరం నిండే నాటికి రూ. 16 వేలు అందిస్తామని, గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు సైతం రూ.400లకే సిలిండర్ ఇస్తామని, పెన్షన్ తీసుకునే వారికి పింఛన్ కూడా పెంచుతున్నట్లు వెల్లడించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన పార్టీ మేనిఫెస్టో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరికి ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం ఇలాఖాలో బిఆర్ఎస్‌లో చీలిక

- సీనియర్లను పట్టించుకోవడం లేదంటూ ఆవేదన
- మంత్రి పెత్తనమేందంటూ గుస్సా
- కేసీఆర్ మాట్లాడకుంటే పార్టీ మార్పు
- ఈనెల 18న కార్యాచరణ
- బీజేపిలో చేరే ఆలోచన...?



కొండపాక, అక్టోబర్ 15, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో బిఆర్ఎస్‌లో చీలిక ఏర్పడిందా అంటే ఔననే సమాధానం వస్తుంది. ఒక వైపు మూడవసారి ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా గెలుపు బాధ్యతలను భుజాన వేసుకొని కేసీఆర్ హుస్నాబాద్ శంఖారావం పేరుతో ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న వేళ గజ్వేల్‌లో బిఆర్ఎస్‌లో చీలిక కాక రేపుతోంది. మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, సీనియర్ నాయకులు బద్దూరి వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఓ ఫామ్ హౌజ్‌లో సుమారు వందమంది నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. తొలి నుండి పార్టీలో ఉంటూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని చివరకు లాఠీ దెబ్బలు తిని పార్టీ కోసం జెండా మోస్తుంటే తమకు ప్రాధాన్యత కరువైందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేసి ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క రోజు తమను పట్టించుకోలేదని, పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన వ్యక్తికి పదవులివ్వడమే కాకుండా నియోజకవర్గ బాధ్యతలను అతనికే అప్పగిస్తూ తమను విస్మరించడం బాధించిందన్నారు. గజ్వేల్‌లో సీనియర్లను అణిచివేయడంలో మంత్రి హరీష్‌రావు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడని, తనకు నచ్చిన వారినే అందలమెక్కిస్తూ పార్టీ కోసం పని చేసిన వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో హరీష్‌రావు పెత్తనం ఏంటని, మంత్రి హోదాలో చేస్తే చేయని.. తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు కేసీఆర్‌ను గెలిపించి, రెండుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో తాము భాగస్వామ్యం అయ్యామని, మా ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మాతో మాట్లాడకుంటే ఎలా అన్నారు. ఈనెల 18వ తేదీ లోపు ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ తమతో మాట్లాడాలని, లేనిపక్షంలో పార్టీ మార్పుపై మూకుమ్మడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

### మంత్రి హరీష్ బుజ్జగింపు

బిఆర్ఎస్ అసమ్మతి నేతలు రహస్యంగా సమావేశమైనట్లు తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు నేరుగా వారితో ఫోన్‌లో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. చిన్నచిన్న పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుందామని, పార్టీ కోసం అందరం కలిసి పని చేద్దామని సూచించినప్పటికీ కేసీఆర్ మాట్లాడితే తప్ప తమ పట్టు వీడేదే లేదని చెప్పినట్లు సమాచారం.

### బీజేపిలో చేరేందుకు రంగం...?

గజ్వేల్ బిఆర్ఎస్ రెండు వర్గాలుగా మారగా గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలోని నాయకులంతా మరో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. గజ్వేల్ నియోజకవర్గం నుండి బీజేపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ పోటీ చేస్తారనే ఊహాగానాలు వెలువడుతున్న సందర్భంలో అదే నిజమైతే ఈనెల 18వ తేదీన ఈటల సమక్షంలో పార్టీలో చేరేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్న సెంటిమెంట్ బలంగా ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్‌లో చీలిక ఎటువైపు దారి తీస్తుందో తెలియాలంటే మరికొద్ది కాలం వేచి చూడాల్సిందే మరి.

# గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తూముకుంట నర్సారెడ్డి

- టికెట్ కేటాయించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం



కొండపాక, అక్టోబర్ 15, మనం న్యూస్: గజ్వేల్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిగా తూముకుంట నర్సారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. గతంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పని చేసిన నర్సారెడ్డి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోను న్నారు. తూముకుంట నర్సారెడ్డి రైతుకు టుంబంలో పుట్టి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి అంచెలంచె లుగా ఎదుగుతూ ఎమ్మెల్యేగా పనిచేసి, జిల్లా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నర్సారెడ్డి గ్రామ వార్డు మెంబర్‌గా సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, ఎంపిపిగా, పిఏసి ఎస్ డైరెక్టర్‌గా, డిసిసిబి జిల్లా ఛైర్మన్‌గా అంచెలంచెలుగా ఎదుగుతూ గజ్వేల్ నుండి మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో దిగి టీఆర్ఎ స్, టిడిపి ఉమ్మడి అభ్యర్థి బూర్గుపల్లి ప్రతాప్‌రెడ్డిపై విజయం సాధించారు. అనంతర పరిణామాలలో తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న సమ యంలో తెలంగాణ సాధన కోసం నేను సైతం అని తెలంగాణ సాధన ఏ కైక లక్ష్యమని తెలంగాణ సాధన కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవు తుందని ఉద్యమంలో పాల్గొని ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో తూముకుంట నర్సారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయక త్వంలో మంచి పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఏర్పాటు అనంత రం చంద్రశేఖర్‌రావు పోటీ చేసిన క్రమంలో 2014లో పోటీ చేసి ఓటమిపా లైనప్పటికీ రాజకీయాల్లో తనదైన శైలిలో కార్యకర్తలకు అండగా ఉన్నారు. 2018 ఎన్నికల్లో బూరుగుపల్లి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ప్రతాప్‌రెడ్డికి మద్దతు పలికి గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు ప్రతా ప్‌రెడ్డికి ఇప్పించారు. ఆ ఎన్నికల్లో ప్రతాప్‌రెడ్డి ఓటమిపాలయ్యాడు.. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రతాప్‌రెడ్డి, నర్సారెడ్డిలు తెరాస పార్టీ తీర్థంపు చ్చుకొని తెరాస పార్టీలో కొన్ని రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో పా ల్గొన్నారు. నర్సారెడ్డికి ఆర్టీసి ఛైర్మన్ పదవి ఇచ్చినప్పటికీ తగిన ప్రాధాన్య త ఇవ్వకపోవడంతో సీఎం కేసీఆర్‌ను కలవడానికి సైతం వీలు లేకపోవ డంతో తెరాస పార్టీలో తనకు స్థానం దక్కడం లేదని మనస్థాపంతో పార్టీకి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతర పరిణామా ల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ కార్యకర్తలను సమీక రించడంలో సఫలీకృతుల య్యారు. గతంలో పని చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సమీకరించి పూర్వ వైభవం ఇవ్వడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గజ్వేల్ నుండి తగిన అభ్యర్థిగా నర్సారెడ్డిని గుర్తించి టికెట్ కట్టబెట్టినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. గతంలో ఉన్నకార్యకర్తలతో మంచి పరిచయాలు ఉన్నాయని, నియోజక వర్గంలో ఉన్న పాత పరిచ యాలతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.

# కొండపాక బిఆర్ఎస్‌లో తిరుగుబాటు

- మా ఎమ్మెల్యే కేసీఆర్ మాకు హామీ ఇవ్వాలి
- స్థానిక నాయకులతో, మంత్రితో మాకు పనులు కావు
- మంత్రి వల్లనే మాకు అన్యాయం జరిగింది
- అధిష్టానం స్పందించకుంటే రాజీనామాకు సిద్ధం
- టీఆర్ఎస్ సీనియర్ నాయకుల హెచ్చరిక



కొండపాక, అక్టోబర్ 15, మనం న్యూస్: టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పని చేస్తూ ప్రజా నాయకులుగా ఉన్నప్పటికీ స్థానిక నాయకులు మాపై సమాచారం అధిష్టానానికి నివేదిస్తూ మమ్ములను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపించారు. మంత్రి హరీష్‌రావు మా సమస్యలను ఏనాడూ పరిష్కరించలేదని, సీఎం నియోజకవర్గంలో ఉన్నప్పటికీ కొండపాక మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానికంగా ఉన్న నాయకులే మంత్రికి కల్పించి చెప్పడం వల్ల సీనియర్ నాయకులకు అవమానం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల నుండి నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకున్న నాయకుడు కరువయ్యారన్నారు. ఆదివారం నాడు దుద్దెడ శివారులో ఎల్లమ్మ ఆలయం వద్ద టీఆర్ఎస్ అసమ్మతి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి తమ గోడు వెల్లబోశారు. గ్రామాలలో కొంతమంది నాయకులతో మండల నాయకులు కుమ్మక్కై, వారి అనుయాయులకే దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు ఇచ్చారన్నారు. మా గ్రామాలు అభివృద్ధి చెందడంలేదని ప్రశ్నిస్తే జైల్లో వేయించారని అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్‌కు ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న బూర్గుపల్లి ప్రతాప్‌రెడ్డి తన అనుచరులకు మాత్రమే పని చేస్తూ సీనియర్లయిన మమ్ములను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై పోటీ చేసి కేసీఆర్ ఓటమికి ప్రయత్నించిన ప్రతాప్‌రెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే మాపై కక్ష కట్టారన్నారు. కొండపాక మండలంలో ఉన్న కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదన్నారు. ఆపదలో ఉన్న వారిని సైతం ఆదుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు దగ్గరికి వెళ్తే మా నియోజకవర్గం కాదు అని కరాకండిగా చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అన్ని రంగాలలో కొండపాక మండలం వెనుకబడిపోయిందని మాకు అభివృద్ధి పనులు కావాలంటే ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాయని, మాకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. మాకు ఆపద సంభవిస్తే పలకరించిన నాథుడే లేడని మాజీ ఎంపిటిసి, సీనియర్ నాయకులు దోమల ఎల్లం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వరకు అధిష్టానం నుండి పిలుపు రాకపోతే రాజీనామా చేస్తామని అధిష్టానాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలతోపాటు గ్రామ కమిటీ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్లు విద్యాసంబయ్య, బూర్గుల సురేందర్‌రావు, మాజీ సర్పంచ్ పెద్దెంకుల శ్రీనివాస్, సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, అక్టోబర్ 15, మనం న్యూస్: మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో హామీలను నెరవేర్చే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మూడోసారి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత తెలంగాణ ప్రజలకు అందించే సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించిన సందర్భంగా నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. నూతనంగా కేసీఆర్ బీమా పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న వారికి రూ. 5 లక్షల బీమా, సన్న బియ్యం, దశల వారీగా ఆసరా పింఛన్‌ను రూ. 5 వేలకు, వికలాంగుల పింఛన్‌ను రూ. 6 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. పెట్టుబడి సాయంగా దశల వారీగా ఎకరానికి రూ. 16 వేల సాయం, దశల వారీగా రూ. 400లకే వంట గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుండి రూ.15 లక్షలకు పెంపు వంటి నిర్ణయాలు మేనిఫెస్టోలో ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీటి ద్వారా ప్రజలకు ఎంతగానో లబ్ధి చేకూరనుందన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి బి ఫారమ్ అందించడం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండి. కలీమొద్దీన్, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, నాయకులు సుతారి రమేష్, చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, పాల లక్ష్మణ్ గౌడ్, మంగ నర్సింలు, పాత్కుల వెంకటేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఓట్ల కోసమే బిఆర్ఎస్ కుట్ర

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ఎమ్మెల్యే ఆకాంక్ష
- బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల రోశయ్య



మిరుదొడ్డి, అక్టోబర్ 15, మనం న్యూస్: దళితుల ఓట్లతో రాజకీయ లబ్ది పొందడం కోసం బిఆర్ఎస్ పార్టీ కుట్ర పన్నుతుందని బీజేపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల రోశయ్య విమర్శించారు. ఆదివారం బీజేపి నాయకులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలోని బీజేపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు సూచిస్తే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయ లబ్ది కోసం గ్రామాల్లో ఒకరిద్దరికి దళితబంధు అందజేసి బిఆర్ఎస్ నాయకులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ మాట ఎందుకు తప్పాడో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు మల్లేశం, అమర్, స్వామి, రవి, కుమార్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, అక్టోబర్ 15, మనం న్యూస్: బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాములు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కన్నారెడ్డి, బిక్షపతి, చంద్రం, శివారెడ్డి, కిష్టయ్య, కర్ణాకర్, రాజిరెడ్డి, షాదుల్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని లక్ష పైచిలుకు మెజార్టీతో గెలిపించాలి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 15, మనం న్యూస్: జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీ పై చిలుకుతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి అన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సందర్భంగా మిరుదొడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి టపాకాయలు పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేకరాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి పోలీస్ రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, బాపురెడ్డి, రాములు, పర్శరాములు గౌడ్, లింగం, నర్సింలు, ఎల్లయ్య, సత్తయ్య, రాధాకృష్ణ, శేఖర్, హైమద్, భైరయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

- సరూర్ నగర్ సర్కిల్ -5 లో అడుగడునా అక్రమ నిర్మాణాలు



ఎల్బీనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): సరూర్ నగర్ సర్కిల్ -5 లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు కొందరు వీరికి ప్రభుత్వ నిబంధనలు అంటే లెక్కే లేదు రెండు, మూడు అంతస్తులకు అనుమతులు తీసుకోవడం నాలుగు,ఐదు అంతస్తులు నిర్మించడం, డొమెస్టిక్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాలు నిర్మించడం ఇక్కడ కామన్ గా మారిపోయింది. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో ఓ నిర్మాణ దారుడు ప్రభుత్వం నుండి గృహ నిర్మాణానికి వేరు, వేరుగా రెండు అనుమతులు తీసుకొన్నాడు.. కానీ నిర్మాణం ఒక్కటి. ఆ యెక్క స్థల విస్తీర్ణం 321 గజాలు, జి.హెచ్.ఎం.సి.కి మార్టిగేజ్ ఎగోట్టి ప్రభుత్వ నిబంధనలకు కళ్ళకు గంతలు కట్టి ప్రభుత్వ నిబంధనలు ఏదేచ్ఛగా ఉల్లంఘించి తన ఇష్టానుసారంగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాడు ఈ తతంగం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన అటు వైపు కన్నెత్తి చూడని వైనం, మరో ఇద్దరు నిర్మాణ దారులు సరూర్ నగర్ చౌడి, డాక్టర్స్ కాలనీ.. లో ప్రభుత్వ నిబంధనలు మాకు వర్తించవు అంటూ ఏదేచ్ఛగా భారీ షేడ్ లు.. నిర్మిస్తున్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలు భేఖతారు చేస్తూ ఇష్టానుసారంగా నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఈలాంటి అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు చీకటి ముడుపులు తీసుకొని అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్నారని ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటు అక్రమ నిర్మాణ దారులకు వాత్తసు పలకడం దేనికి సంకేతం అంటున్న ఎం.ఆర్.పి.ఎస్. నాయకుడు బత్తిన సుధాకర్ మాదిగమరి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో మరో కథనంలో చూద్దాం

## జిఓ నెంబర్ 13ని రద్దు చేయాలి

- జిఓ నంబర్ 20ని అమలు చేయాలి
- డిగ్రీ అర్హత తోనే ప్రమోషన్లు కల్పించాలి: రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్



ఎల్బీనగర్ అక్టోబర్ 15, (మనం న్యూస్): 33 జిల్లాలలో షెడ్యూల్ క్యాస్ట్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న దాదాపు 77 మందికి డిగ్రీ అర్హతతోనే ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హాస్టల్స్, నాలుగో తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం ఆర్కేపురంలోని బాబు జగ్జీవన్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో 2004 సంవత్సరంలో జీవో నెంబర్ 20 ప్రకారం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులైన కుక్, కామటి, వాచ్మెన్లకు డిగ్రీ అర్హతతోనే గ్రేడ్ -2 ప్రమోషన్లు కల్పించాలని జీవో తీసుకొచ్చారు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరంలో జీవో నెంబర్ 13 తీసుకొచ్చి డిగ్రీతోపాటు బీఈడీ అర్హత ఉంటేనే గ్రేడు-2గా ప్రమోషన్ ఇస్తామని జీఓ తీసుకురావడం జరిగిందన్నారు. జీవో నెంబర్ 13 వల్ల తమ సర్వీసులు కోల్పోతున్నామని వారు వాపోతున్నారు. ప్రతి నెల 1 న జీతం ఇవ్వాలని, 30 రోజుల ఈయల్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అంజయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి స్వామి, భాస్కర్, ఖమ్మం నుండికృష్ణ, సిరిసిల్ల నుండి ఇసాక, పెద్దపల్లి నుండి రవిశంకర్, కరీంనగర్ నుండి ఈశ్వరి, వివిధ జిల్లాల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిసి సభకు తరలి వెళ్లిన బిసి సంఘం నాయకులు



కొడంగల్, అక్టోబర్ 15, (మనం న్యూస్): హైదరాబాద్లోని కాచిగూడ మున్నూరుకాపు భవన్ లో ఆదివారం రోజు జరిగిన బిసి ల సమావేశానికి కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బిసిసంఘం నాయకులు తరలి వెళ్లారు. బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో బీసీలకు రాజకీయ, అసమానతలు, బిసి జనగణన వంటి పలువిషయాలపై చర్చించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర శాసనసభకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ శివకుమార్ ముదిరాజ్,బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజు యాదవ్, పుర్ర వెంకటయ్య, రాఘవేంద్ర యాదవ్, చౌడప్ప, మన్నె నరేష్ యాదవ్, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

- తుంకిమెట్ల జాతీయ రహదారిపై నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు





కోడంగల్, అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అలజడి రాజుకుంది. కోడంగల్ నియోజకవర్గంలో చౌదర్ పల్లి, కొత్తూరు తదితర గ్రామాలకు గొర్రెల పంపిణీ సందర్భంగా సుదూర ప్రాంతమైన గుత్తి గ్రామం నుంచి రెండు డిసిఎం వాహనాలలో గొర్రెలను తీసుకుని వస్తుండగా, విషయాన్ని పసిగట్టిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజు తెల్లవారుజామున 4గంటల సమయంలో బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామంలో డిసిఎం వాహనాలను అడ్డుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గొర్రెల పంపిణీ చేయడం సరికాదని, గొర్రెలను పంచడానికి వీలులేదని వాహనాలను ఆపేసినారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే గొర్రెల పంపిణీ చేస్తున్నారనీ, ఇది సరికాదని మండిపడ్డారు. పరిస్థితి తెలుసుకున్న స్థానిక ఎస్సై శంకర్ తన సిబ్బంది తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని, గొర్రెలను తరలిస్తున్న డిసిఎం వాహనాలను పోలీసు కేంద్రానికి తరలించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రాములు గౌడ్, జయకృష్ణ, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకుల నిరసన

గొర్రెల పంపిణీ వాహనాలను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులకు ధీటుగా బిఆర్ ఎస్ నాయకులు మండలంలోని తుంకిమెట్లలో బీజాపూర్ -హైదరాబాద్ జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్కు విరుద్ధంగా గొర్రెల పంపిణీ చేయడం లేదని, గత నెలలోనే గొర్రెల పంపిణీ చేయడానికి ప్రొసిడింగ్లు అందాయనీ, గొర్రెలు అందుబాటులో లేకపోవడంతో పంపిణీ ఆలస్యం అయిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రొసిడింగ్ రాలేదని, అలా చేయాల్సిన అవసరం తమ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఇలాంటి దుస్సంఘటనలకు పాల్పడుతున్నారనీ ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ పార్టీ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, చాంద్ పాషా, విష్ణు వర్ధన్ రెడ్డి, మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల్లో వణుకు మొదలైంది

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్బీనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): బిఆర్ఎస్ మేనిఫెస్టో తో ప్రతిపక్షాల్లో వణుకు మొదలైందని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా ఆర్కేపురం డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ ప్రధాన రహదారిపై అరవింద శర్మతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో ప్రజల్లో సంతోషాలు వెలివెత్తుతున్నాయని అన్నారు. అందరికీ సన్న బియ్యం, కెసిఆర్ బీమా పథకం, ఆసరా పెన్షన్లు పెంపు, రైతు బంధు సహాయం పెంపు, 400కే గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలకు 3000కే భృతి, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల వరకు పెంపు, నియోజకవర్గానికి అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూలు లాంటి పథకాలను మేనిఫెస్టోలో చేర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ మేనిఫెస్టోతో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, లింగ స్వామి గౌడ్, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, కంచర్ల శేఖర్, జగన్, వాజిద్ పటేల్, అన్నపూర్ణ, వల్లూరు రమేష్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా, అల్లావుద్దీన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తాం ఆరు గ్యారెంటీ స్కీమ్లు ఇస్తాం

- డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి
- యాలాల మండలంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



యాలాల, అక్టోబర్ 15, (మనం న్యూస్): యాలాల మండలం పరిధిలోని పలు గ్రామలలో పగిడ్యాల,బాగైపల్లి,అన్నసాగర్ గ్రామాల్లో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ను ప్రజలు పాతర వేస్తారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మేలు కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే నని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని స్పష్టం చేశారు.తాండూర్ నియోజకవర్గం అనుకున్నంత అభివృద్ధి సాధించలేదని వాపోయారు.దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మార్చానని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారి పరిస్థితి చూస్తే అభివృద్ధి ఏ పాటిదో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. యాలాల వద్ద ఇరవై ఏండ్లుగా శివసాగర్ ప్రాజెక్టు నిర్మించలేక బీఆర్ఎస్ సర్కార్ చేతులెత్తేసిందని విమర్శించారు. వాస్తవ విరుద్ధంగా మాట్లాడుతున్న అధికార పార్టీకి బుద్ధి చెవుతామని స్పష్టం చేశారు.ప్రజలు అధైర్యపడవద్దని ఆయన కోరారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు డాక్టర్ సంపత్, శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య, సర్పంచ్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పగిడ్యాల ఉపసర్పంచ్ నర్సిములు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,రాములు,బిజేపీ నాయకులు వెంకటయ్యతో పాటు 200 మంది కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు.బాగైపల్లి లో మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డిని మనోహర్ రెడ్డి కలిశారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే షాక్

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు
- మేనిఫెస్టే విడుదల సందర్భంగా రోహిత్ రెడ్డి నివాసం ముందు
- బానాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు



తాండూరు, అక్టోబర్ 15, మనం న్యూస్: అసెంబ్లీ ఎన్నికలను నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ సంచలన మేనిఫెస్టో విడుదల చేసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీని యర్ నాయకులు కరణం పురుషోత్తం రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన తాండూరులోని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. జనం మెచ్చే మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేయడంతో దేశంలో ఉన్న ప్రతిపక్ష నేతలకు మైండ్ బ్లాక్ అయిపోయిందని పురుషోత్తం రావు తెలిపారు. ఇప్పటికే దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు కాగా.. ఇప్పుడు మరోమెట్టు ఎక్కి ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా రైతుబంధు, ఆసరా, వికలాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా మేనిఫెస్టో విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్యులు డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి సారధ్యంలో, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గం ప్రజల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కరణం పురుషోత్తం రావు తెలిపారు. ఆసరా పెన్షన్లకు చాంపియన్ బీఆర్ఎస్ పార్టీ అని.. పదులు, వందల రూపాయాల్లో ఉన్న స్కీంను వేల రూపాయాలకు తీసుకెళ్లిన ఏకైక పార్టీ బీఆర్ఎస్. ఆసరా పెన్షన్లను రూ. 5 వేలకు పెంచారు. 93 లక్షల కుటుంబాలకు కెసిఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అందనుంది. దివ్యాంగుల పెన్షన్ను ఇటీవలే రూ. 4 వేలు చేసుకున్నాం. దాన్నిఆరు వేల రూపాయాలకు పెంచారు. రాష్ట్రంలో 5 లక్షల 35 వేల కుటుంబాల్లో దివ్యాంగులు ఉన్నారు. ప్రతి సంవత్సరం 300 పెంచుకుంటూ.. ఐదో సంవత్సరం నాటికి రూ. 6 వేలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారని.. మేనిఫెస్టోను కరణం పురుషోత్తం రావు వివరించారు.బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్ విడుదల చేయడం సంతోషకరమని ..ఇది చరిత్రలో లిఖించే రోజు అని తాండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు తెలిపారు. ఆకాశానికి అందేలా గ్యాస్ సిలిండర్ ధరను బీఆర్ఎస్ పెంచుకుంటూ పోతుంటే చల్లని చంద్రుడిలా మా ముఖ్యమంత్రి కేసీఆర్ తగ్గించడం హర్షణీయం అన్నారు. కేసీఆర్ మళ్లీ మూడోసారి హ్యాట్రిక్ సీఎం ఖాయమని.. తాండూరులో మా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మళ్ళీ రెండోసారి గెలుపొంది మన తాండూరు గడ్డపై విజహోబహుటా ఎగురవేస్తారన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే బిఆరెస్ పార్టీకి తాండూరు అసెంబ్లీ స్థానం అత్యధిక మెజారిటీగా నిలుస్తుందని వైస్-చైర్ పర్సన్ దీపా నర్సింలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఉమా శంకర్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, పాటు పలువురు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం వద్ద బానాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలైన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



ఎల్బీనగర్ అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్లోబీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరా లు జరుపుకుంటున్నారు.సరూర్ నగర్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, సంబరాలు జ రుపుకున్నారు. పేద వర్గాలకు వరాల జల్లులాంటి మేని ఫెస్టో విడుద ల చేసిన నేపథ్యంలో విపక్ష పార్టీల వెన్నులో వణుకు మొదలైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సుద ర్శన్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటికొండ రాఘవేంద్ర గుప్త, బాలరాజ్ గౌడ్,లక్ష్మణ్ నగేష్, కిషోర్, కందుల రా ము, మహిళా అధ్యక్షులు నాగమణి,సుధా,శశికళ,భాగ్య పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



ఎల్బీనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): అమావాస్య సందర్భంగా ఆర్కే పురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమము అధ్యక్షులు శ్రీ పొద్దుటూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మందిరము,అల్కాపురి వద్ద నిర్వహించడం జరిగినది. కొత్తపేట చౌరస్తా రోడ్డు భవాని అమ్మవారి ప్రారంగనములో సుమారు 600, రోడ్డులో ప్రయాణం చేయుచున్న ప్రజలు భోజనాలు చేసినారు. అన్ని దానాలోకెల్లా అన్నదానము ఎంతో పవిత్రమైనది, తృప్తినిచ్చేది, ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ , రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి అడితం లక్ష్మయ్య, సరూర్నగర్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పద్మ రాము, ఆర్కే పురం డివిజన్ కార్యవర్గ సభ్యులు, కొత్తపేట ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం టీచింగ్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డు అందుకున్న క్రాంతి కుమార్



కోడంగల్ అక్టోబర్ 15 మనం న్యూస్.భారత దేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం రోజు హన్మకొండలోని అరోమా హోటల్ లో జాతీయ స్థాయి అబ్దుల్ కలాం టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఈసందర్భంగా కోడంగల్ పట్టణానికి చెందిన ఇల్లూరి క్రాంతి కుమార్ కు ఈ అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామీణ స్థాయి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తనవంతు కృషి చేస్తూ, నూతన విద్యా విధానంలో విద్యార్థులకు మరింత చేరువై నూతన పద్ధతులను అవలంబిస్తూ విద్యాబోధన చేస్తున్న క్రాంతి కుమార్ కు జాతీయ స్థాయి అబ్దుల్ కలాం టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు అందించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో శక్తి వంచన లేకుండా విధులను నిర్వహిస్తున్న తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తోటి మిత్రులు ఆయనను అభినందించారు.



ప్రగతి భవన్లో చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని మర్యాదపూర్వాంగా కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పారుపల్లి దయాకర్ రెడ్డి మరియు మంచినీళ్ల సుదర్శన్ ముదిరాజ్ మరియు రాఘవేంద్ర గుప్త తాటికొండ

- ఎల్బీనగర్, మనం న్యూస్



కొతపెట్ లోని శ్రీ లక్ష్మి వైట్ హౌస్ టెక్స్ టైల్స్ హ్యాండ్లూమ్స్, జ్యూవలరీ షాపింగ్ కాంప్లెక్స్ను ప్రముఖ సినీ తార కృతి శెట్టి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బొమ్మ రఘురాం నేత,చిక్క శ్రీనివాస్, పెద్ది జగదీష్, తడక రమేష్, వెంకటేశం, కస్తూరి సుధర్శన్,తడక యాదగిరి, గుజ్జ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్)

# ఫంక్షనల్ పర్టికల్స్ నిర్వాహణలో పోలీస్ పనితీరు బేష్





సూర్యాపేట, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా ఎస్పీగా రెండు సంవత్సరాల కాలం జిల్లా ప్రజలకు పోలీస్ సేవలు, ఫంక్షనల్ పర్టికల్స్ నిర్వాహణలో పోలీస్ సిబ్బంది పనితీరు బేష్ అని నూతన ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఇటివల బదిలీ అయిన ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా సిబ్బంది పనితీరు పోలీస్ పర్టికల్స్ బట్టి చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. దీనికి ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో పాటు అధికారులు, సిబ్బంది విధినిర్వాహణ పట్ల చిత్త శుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. అనంతరం బదిలీ అయిన ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌కు ఘనంగా సన్మానం నిర్వహించి విడ్కోలు పలికారు. పేట జిల్లాతో అనుబంధం మరిచిపోలేనిది: ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూర్యాపేట జిల్లా ప్రజలతో అనుబంధం మరిచిపోలేనిదని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లా ప్రజలతో పాటు పోలీస్ సిబ్బందితో అవినభావ సంబంధం ఏర్పడిందని, ఇది జీవితకాలం గుర్తుంచుకునే మంచి అనుభవమని తెలిపారు. సిబ్బంది అందరు ఉత్సాహంగా బాధ్యతతో పని చేశారని, వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నానని, జిల్లాలో అనేక క్లిష్టపరిస్థితులను పోలీస్ శాఖ అధిగమించిందని, పర్యవేక్షణ లోపం లేకుండా విధులను నిర్వహించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని, ముఖ్యంగా దురాజ్‌పల్లి, మేళ్లచెర్వు జాతరలు, విఐపిల బందోబస్తు, ఆర్మిర్యాలీ, పోలీస్ ఉద్యోగులకు ఉచిత శిక్షణ, పక్షనల్ వర్టకల్స్ నిర్వహణ అనుభవాలను నెమరువేసుకున్నారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్‌ను రథంపూ ఊరేగించి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, సిఐలు రాజేశ్, మహేష్, నాగార్జున, రాజశేఖర్, ఆశోక్, శివశంకర్, బ్రహ్మమురారి, రాము, లింగారెడ్డి, వీరరాఘవులు, నారాయణరాజు, రామచందర్‌గౌడ్, పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు



హుజూర్‌నగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో ఆదివారం అమ్మవారిని రజతకవచాలంకృత శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): భారత 11వ రాష్ట్రపతి, భారత మిస్సైల్ మ్యాన్ పిజె అబ్దుల్ కలామ్ 92వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని బాల్ భవన్‌లో సూపరిండెంట్ బండి రాధకృష్ణ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చేపలు పట్టె ముస్లిం కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పేపర్‌ను వేస్తు ఎంతో కష్టపడి శాస్త్రవేత్తగా ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని ప్రపంచం గర్వించదగిన శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఉన్నత పదవులను చేపట్టిన గొప్ప వ్యక్తి కలామ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. జీవితంలో వచ్చే సమస్యలను, ఇబ్బందులకు ఎదురొడ్డి నిలబడి తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్ ఖాన్, సిబ్బంది బుర్రి వెంకటేశ్వర్లు, దాసరి సత్యం, నాగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ దిష్టిబొమ్మ దహనం



నడిగుడెం, అక్టోబర్ 15, (మనం న్యూస్): మండల కేంద్రంలో డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టిసిఎస్‌పిఎస్ బోర్డు చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం ఆ సంఘం సభ్యులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ. గ్రూప్ 2 పరీక్షలు, డీఎస్సీలు రద్దు కావడంతో అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ఇటివల ప్రవళిక అనే యువతి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని విమర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులవుతారని వారు ఒక పూట పస్తులుండి పిల్లల అభ్యున్నతి కష్టపడుతుంటే, వారి కష్టాలను అభాసుపాలు చేసేందుకని టిఎస్‌పిఎస్సీలు వారి జీవితాలతో చెలగాటం అడుతుందన్నారు. వెంటనే బోర్డు చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజలు తగిన గుణపాఠ చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు జమ్మి ఎల్లయ్య, భద్రయ్య, అంజి, రాంబాబు, చైతన్య, శ్రీకాంత్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టో విడుదలతో బిఆర్ఎస్ నేతల సంబురాలు



తిరుమలగిరి, అక్టోబర్ 15, (మనం న్యూస్): ముఖ్యమంత్రి బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసిఆర్ ఆ పార్టీ ఎన్నికల మానిఫెస్టోను ఆదివారం విడుదల చేసిన సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో భారాసా పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచాలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొమ్మినేని సతీష్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, సందీప్, షకీల్, రవీందర్, బాబు, నాని, త్రిషల్, మధు, రవీందర్, సుమన్, ఖాసీం, సోమన్న,విఙ్ణేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ యుద్దాన్ని ఆపాలి



హుజూర్‌నగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): జాతీయ మహిళ సమాఖ్య పిలుపుమేరకు పట్టణంలో జిల్లా సమితి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్‌లో జరుగుతున్న యుద్దాన్ని మారణ హోమాన్ని వెంటనే ఆపాలని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, చిన్నగాని లక్ష్మి, మౌనిక, పుల్లమ్మ, వీరలక్ష్మి, త్రివేణి, శ్రీలత, మంగమ్మ, లక్ష్మి, అచ్చమ్మ, లక్ష్మమ్మ, జాహ్నవి, జ్యోతి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



తుంగతుర్తి, అక్టోబర్ 15, (మనం న్యూస్): తుంగతుర్తి మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం బాణసంచాలు కాల్చి, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగు సర్వతో ముఖాభివృద్ధిగా సీఎం కేసీఆర్ ప్రజారంక పాలన సాగిస్తున్నారని మూడోసారి సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిశోర్ గెలవడం ఖాయం అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ పారీట నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, పట్టణ అద్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, పులుసు వెంకటానారాయణ, పుసపెల్లి శ్రీనివాస్, గోపగాని వెంకన్న, గాజుల యాదగిరి, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, మధుసూధన్, బొజ్జ గిరి నాయకులు పాల్గొన్నారు. జాజిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బొడ్డు రామలింగయ్య, గ్రంధాలయ మండల అధ్యక్షుడు పందిరి యుగేందర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, కడారి నరేష్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శున్యం



తుంగతుర్తి, అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శున్యమని కేంద్ర ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పెరిగిపోయాయని, ఏ ఒక్క వర్గంకూడా సంతోషంగా లేదని, తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడా ఫ్యాక్టరీలు లేవని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయిందని, కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపెందుకుబూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో భాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు, నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ రవి, సాయిబాబా, పూలమ్మ, మహిందర్, శంకర్, సాగర్, రమేష్, చిరంజీవి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పేట అభివృద్ధి : సంకినేని



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సూర్యాపేట అభివృద్ధి పనులు, గ్రామాలలో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు వంటి నిర్మాణాలు ఆ నిధులతోనే జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డు వస్రాం తండాలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు బిజెపిలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వచ్ఛ భారత్ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్దిదారులకు రూ. 12వేలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్యానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తు విద్యకు చివరి ప్రాధాన్యత అన్నట్లు వైఖరి ఉందని, నోటిఫికేషన్ల పేరుతో కేసిఆర్ యువతను మోసం చేస్తున్నారని, అభ్యర్థులు ఆదైర్యపడవద్దని, రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని మీ లక్ష్యాలు తప్పకుండా నేరవేరుస్తానని హామి ఇచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రానికి లక్షల ఇళ్లను మంజురు చేయడానికి ప్రధాని మోడీ సిద్ధంగా ఉన్న ముఖ్యమంత్రి కేసిఆర్‌పేదలకు ఇండ్లను ఇచ్చేందుకు తీరికలేదన్నారు. తొమ్మిదేళ్లలో కేసిఆర్ పాలనలో రైతుల ఆత్మహ త్యలు, అత్యాచారాలు, హత్యల్లో మొదటి స్థానానికి వచ్చిందని విమర్శించారు. అనంతరం బిజెపి కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యానాయక్ పింప్లిల త్యాగం మరువలేనిది : మంత్రి



సూర్యాపేట, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): సూర్యాపేట మండల పరిధిలోని హనుమతండా ఆవాసం జగ్రామ్ తండా నివాసిత దంపతులు ధరవాత్ నంద్యానాయక్ పింప్లి దంపతుల త్యాగం మరువలేనిదని, ప్రభుత్వ అందించే విద్య కోసం తమ పిల్లలను తమ భుజాలపై ఎత్తుకుని కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చిన వారి త్యాగం మరువలేనిదని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిగరేణి కాలరీస్ డిప్యూటి జనరల్ మేనేజర్ పంతులా నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కర్ణాకర్‌ల తల్లిదండ్రుల నంద్యా నాయక్, పింప్లి దంపతుల విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ. ఊరికి దూరంగా అనాగరికంగా ఉండే ఆ రోజుల్లోనే తమ సంతానికి విద్యను అందించాలని వారు చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనకు పేద వర్గాలలో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు వెనుకాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారం నాయక్, కమీషనర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ లావుడ్య జీవన్‌లాల్, సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్, సోషల్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీ హనుమంతు, జడ్పీటిసిలు జీడి బిక్షం, సంజీవ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటనై వస్తా పాటానైన వస్తా పల్లె పల్లెకు ప్రజా గద్దరై వస్తా పాట ఆవిష్కరణ



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు వేముల గోపినాథ్, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై రాసిన ఆటనై వస్తా, పాటనై వస్తా పాటను ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల ముందు తెలుగు శాఖ విభాగం అధ్యక్షులు ప్రొపెసర్ చింతకింది కాశీం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రొ. కాశీం మాట్లాడుతూ పల్లె పల్లెకు ప్రజా యుద్ధమై గద్దర్ వచ్చాడని తెలుగు సాహిత్యాన్ని దివంతాలకు వ్యాపింపజేసి పాటను హిమాలయ శికరమంత ఎత్తుకు ఎలుగెత్తి పాడాడని తెలిపారు. అనంతరం గద్దరు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు కోట శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్, టీపీసీసీ మెనిఫోస్ట్ కమిటీ సభ్యులు డాక్టర్ లింగంయాదవ్, న్యాయవాదులు లక్ష్మీదేవి, ఆంజనేయులు, నారాయణ, శ్రీమాన్, సందీప్, రాజేంద్రప్రసాద్, గోపి, చందు, బాస్కర్, శ్రీనివాస్, సోమయ్య, శ్రీనివాస్, వెంకటేష్, వినోద్, మహేష్, సూర్యుడు, ఫీటర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు సెలెక్ట్‌యిన తిమ్మాపురం విద్యార్థినులు



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 15, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు దోమల రేష్మ, వేములకొండ సుప్రియలు రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంకు సెలెక్ట్‌య్యారు. శనివారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పోటీల లో ఇరువురు రాష్ట్రస్థాయి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లోడంగి సైదులు తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున ఆడనున్నారు. రాష్ట్రస్థాయిలో ఆడనున్న వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ఆటపాటలతో మహిళలు నృత్యాలు



హుజూర్‌నగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలువార్డులో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అలరించాయి. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు. బతుకమ్మ ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఉత్సవాలు అకట్టుకున్నాయి. పట్టణంలోని 5వ వార్డులో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ జయమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు, 22వ వార్డులో అమరబోయిర ఊహ ఆద్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అందమైన బతుకమ్మలను పేర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అమరబోయిన సతీష్, యడ్ల విజయ్, తురక నర్సింహరావు, చంద్రగిరి రాము, మహిళలు చంద్ర గిరి రేణుక, తురక శిరీషా, చిట్టి, రాజి, మామిడి లక్ష్మక్క, అమరబోయిన పార్వతి, సూవర్ణ, పంగ పద్మ, చట్టి, మామిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యువజన సమైక్య మండల కమిటీ సమావేశం



గరిడేపల్లి, అక్టోబర్ 15, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఆదివారం అఖిలభారత సమైక్య మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యులు పంగా సైదులు ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్యావైద్యం ఉపాధి కల్పించడంలో రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరుగుతుందని, హైదారాబాద్‌లో చిక్కడపల్లిలో వరంగల్‌కు చెందిన విద్యార్థి ప్రవల్లిక ఆత్మహాత్య చేసుకోవడం చాలా బాదకరమన్నారు. ఆత్మహత్యకు కారణం ఈ ప్రభుత్వమే అని రాసిన పరీక్షలు రద్దయి చదివిన చదువులు హృదయాన్ని బాధాకరంతో యువతీయువకులు మదన పడుతున్నారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులతో ఆటలాడుకుంటున్నాయన్నారు. ఈనెల 29,30న హైదరాబాద్‌లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహసభలో యువతియువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిరుద్యోగుల తరుపున ఏవైఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలకు సిద్ధమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బొడ్డిపల్లి నరేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండు లింగరాజు, మండల కమిటీసభ్యులు పృథ్వీ, రహీం, మధు, వేణు, అలీమ్, రమణ, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే సుస్థిర అభివృద్ధి



ఆత్మకూర్ ఎస్, అక్టోబర్ 15, (మనం న్యూస్): భారాసా పార్టీతోనే తెలంగాణలో సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడి నర్సింహరావు అన్నారు. సిఎం కేసిఆర్ విడుదల చేసిన ఆ పార్టీ మానిఫెస్టో అందరికి ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో మంత్రులు కేటిఆర్, జగదీష్‌రెడ్డి, కేసిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందని రైతులతోపాటు పేద వర్గాలకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం, అర్హులైన మహిళలకు రూ. 3000, కేసిఆర్ బీమా పథకం, అందరికి సన్న బియ్యం, రైతుబంధు సాయంపెంపు, రూ. 400లకు గ్యాస్ సిలిండర్ పథకం, పేదలకు ఇండ్ల స్థలాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షపాతిగా ఈ మ్యానిఫెస్టోనే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రరెడ్డి, కృష్ణరెడ్డి, యాదగిరి, సర్పంచ్ దావిద్, ఎంపిటిసిలు ముత్తయ్య, వెంకట్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, క్రాంతి నాయక్, సుందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా..



హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించగా, కాంగ్రెస్ పార్టీ ఆదివారం తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 119 స్థానాలకు గాను 55 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేశారు. కమ్యూనిస్టులతో పొత్తు కుదిరిన తర్వాత సీట్ల సర్దుబాటు అనంతరం మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామని ఆమె తెలిపారు. కాగా, కాంగ్రెస్, సీపీఐ పార్టీల మధ్య పొత్తు ఖరారైనట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా సీపీఐ పార్టీకి 2 సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చెన్నూరుతో పాటు కొత్తగూడెం టిక్కెట్లను ఆ పార్టీకి కేటాయించాలని నిర్ణయించారు. పొత్తుపై సీపీఎం నేతలతోనూ చర్చిస్తున్నట్లు సమాచారం. పొత్తుల లెక్కలు పక్కాగా ఉంటే ఆ పార్టీకి రెండు సీట్లు కేటాయించి అధికా రికంగా ప్రకటించనున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే పొత్తుల్లో భాగంగా సీపీఐకి టికెట్ కేటాయిస్తారనే ప్రచారం సాగింది. ఇటీవల చర్చల్లో టికెట్ కేటాయించకపోవడంతో ఆ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మనస్తాపానికి గురైన సంగతి తెలిసిందే. మునుగోడు సీటు ఇవ్వడంపై నల్గొండ సీపీఐ నేతలు మండి పడుతున్నారు. మునుగోడును కొత్తగూడెంకు వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. కమ్మ నాయకుడికి బీసీ నేత బలి పశువు అని స్థానిక నేతలు విమర్శిస్తున్నారు. నల్గొండ జిల్లాలో తమకు టికెట్ కేటా యించకుంటే సొంతంగా పోటీ చేస్తామని ఆ పార్టీ నేతలు ప్రకటిం చడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది.

మిగతా స్థానాలపై చర్చించి బుధ, గురువారాల్లో రెండో జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఖమ్మం నియోజక వర్గం నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. అయితే, మొదటి జాబితాలో వీరి పేర్లు లేకపోవడం గమనార్హం.

తొలి జాబితా ప్రకారం.. మైనంపల్లి కుటుంబానికి రెండు టికెట్లు దక్కాయి. సిట్టింగ్ ఎంపీ ఉత్తమ్ కుమార్ హుజూర్ నగర్ నుంచి పోటీ చేస్తుండగా.. ఆయన సతీమణి పద్మావతి రెడ్డికి కోదాడ టికెట్ కేటాయించారు. కొడంగల్ నుంచి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నల్గొండ నుంచి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పోటీ చేయనున్నారు. పొత్తుల్లో భాగంగా వామపక్షాలు భద్రాచలం టికెట్ను డిమాండ్ చేసినప్పటికీ.. కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకే మళ్లీ ఆ స్థానం కేటాయించారు. అలాగే మధ్యప్రదేశ్లో 144 మందితో, ఛత్తీస్గఢ్ 30 మందితో మొదటి జాబితాలను కాంగ్రెస్ వెల్లడించింది.

కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇదే..

1. కొడంగల్ : రేవంత్‌రెడ్డి
2. మధిర : భట్టివిక్రమార్క
3. హుజూర్నగర్ : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
4. నల్లగొండ : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
5. మంథని : శ్రీధర్‌బాబు
6. సంగారెడ్డి : జగ్గారెడ్డి
7. భద్రాచలం : పొదెం వీరయ్య
8. ములుగు : సీతక్క
9. జగిత్యాల : జీవన్‌రెడ్డి
10. ఖమ్మం: తుమ్మల నాగేశ్వరరావు
11. పాలేరు : పొంగులేటి శ్రీనివాసరెడ్డి
12. నాగార్జున సాగర్ : జయవీర్
13. కోదాడ : పద్మావతీరెడ్డి
14. నకిరేకల్ : వేముల వీరేశం
15. భువనగిరి: కుంభం అనిల్కుమార్రెడ్డి
16. వరంగల్ ఈస్ట్ : కొండా సురేఖ
17. భూపాలపల్లి: గండ్ర సత్యనారాయణ
18. వర్ధన్నపేట : కేఆర్ నాగరాజు
19. పాలకుర్తి : ఝాన్సీరెడ్డి
20. నర్సంపేట : దొంతి మాధవరెడ్డి
21. మంచిర్యాల : కొక్కిరాల ప్రేమ్ సాగర్రావు
22. కొల్లాపూర్ : జూపల్లి కృష్ణారావు
23. జనగామ ; కొమ్మూరు ప్రతాపరెడ్డి
24. చెన్నూరు: నల్లాల ఓదెలు
25. ముథోల్ : డాక్టర్ కిరణ్కుమార్
26. సిర్పూర్ : రావి శ్రీనివాస్
27. నిర్మల్ : కూచాడి శ్రీహరిరావు
28. బెల్లంపల్లి : గడ్డం వినోద్కుమార్
29. వేములవాడ : ఆది శ్రీనివాస్
30. కోరుట్ల : జువ్వాడి నర్సింగరావు
31. సిరిసిల్ల : కేకే మహేందర్రెడ్డి
32. మానకొండూరు : కవ్వంపల్లి సత్యనారాయణ
33. పెద్దపల్లి : విజయ రమణారావు
34. కామారెడ్డి : షబ్బీర్ అలీ
35. బాల్కొండ : సునీల్ రెడ్డి
36. నిజామాబాద్ అర్బన్: మహేష్ గౌడ్
37. బోధన్ : సుదర్శన్రెడ్డి
38. ఎల్లారెడ్డి : మదన్మోహన్రావు
39. బాన్సువాడ : సుభాష్రెడ్డి
40. ధర్మపురి : అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
41. జహీరాబాద్ : ఎ.చంద్రశేఖర్
42. అందోల్ : దామోదర రాజనర్సింహ
43. మెదక్ : మైనంపల్లి రోహిత్‌రావు
44. గజ్వేల్ : నర్సారెడ్డి
45. తాండూరు : మనోహర్ రెడ్డి
46. పరిగి : రామ్మోహన్‌రెడ్డి
47. వికారాబాద్ : గడ్డం ప్రసాద్‌కుమార్
48. శేరి లింగంపల్లి: ఎం.రఘునాథ యాదవ్
49. మల్కాజిగిరి : మైనంపల్లి హన్మంతరావు
50. ఇబ్రహీంపట్నం : మల్‌రెడ్డి రంగారెడ్డి
51. నాంపల్లి : ఫిరోజ్ఖాన్
52. షాద్నగర్ : వీరపల్లి శంకర్
53. కొల్లాపూర్ : జూపల్లి కృష్ణారావు
54. అచ్చంపేట : వంశీకృష్ణ
55. అలంపూర్ : సంపత్కుమార్
56. కల్వకుర్తి : కసిరెడ్డి నారాయణరెడ్డి
57. నాగర్ కర్నూల్ : కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి
58. నారాయణపేట : ఎర్ర శేఖర్
59. మహబూబ్‌నగర్ : యెన్నం శ్రీనివాస్రెడ్డి
60. గద్వాల్ : సరితా తిరుపతయ్య
61. జడ్చర్ల : అనిరుధ్‌రెడ్డి
62. ఆలేరు : బీర్ల ఐలయ్య.

# రౌతెందో.. రత్నమేందో తెల్వాలె బిడ్డా







హుస్నాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): ఎలక్షన్ రాగానే మనం ఆగమాగం కావొద్దు..రౌతెందో...రత్నమేందో ఆలోచించాలని, మనకి పనికచ్చేది ఏదో గుర్తు పట్టాలి... ఏవరో చెప్పారని ఓటు వేయద్దు.. ఓటు అనేది మన తలరాతను మారుస్తది.. మన తాలుక రాతను మారుస్తది... మన జిల్లా రాతను మారుస్తది.. మన రాష్ట్రం యొక్క భవిష్యత్తును భావిస్తది కాబట్టి స్పష్టమైన అవగాహనతో ఓటింగ్ జరిగినపుడు ప్రజల కోరికలు నెరవేరుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. హుస్నాబాద్ పట్టణ శివారులో బీఆర్ఎస్ పార్టీ ఆదివారం ప్రజా ఆశీర్వాద సభతో సమరశంఖాన్ని పూరించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హజరై ప్రసంగించారు. 2018 శాసనసభ ఎన్నికల తొలి సభలో ఇక్కడికే వచ్చి ప్రసంగించాను అని ఆయన గుర్తు చేసారు. హుస్నాబాద్ గడ్డ ఆశీర్వాదంతో 88 సీట్లతో ఆఖండ విజయాన్ని సాధించామన్నారు. ఈ సారి కూడా పెద్దలందరూ చెప్పినారు హుస్నాబాద్ నుండే మళ్లీ జైత్ర యాత్ర కొనసాగించాలన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫాంలు అందజేసి, మేనిఫెస్టోను ప్రకటించి మీ దర్శనానికి రావడం జరిగిందన్నారు. ఈ సభలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ దయచేసి నేను చెప్పే మాటలు ఇక్కడనే విని విడిచిపెట్టి వెళ్లిపోవద్దు అన్నారు. గ్రామానికో, తండాకో పోయిన తర్వాత కేసీఆర్ నాలుగు మాటలు చెప్పిండు నిజమెందో ఆలోచించాలన్నారు.తొమ్మిదన్నరేండ్ల క్రితం మన తెలంగాణ పరిస్థితెంటి, ఏవిధంగా ఉండేదో అన్నారు. తెలంగాణ పరిస్థితి ఎక్కడా చూసిన భయమే పరిస్థితి వలసలు కరువులు, సాగునీరు లేవు మంచినీళ్లు లేవు..కరెంటు లేదు..ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉంటదో తెలువదు. కొత్తకుండలో ఈగ చొచ్చినట్టు ఉండేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలు బీఆర్ఎస్ పైనే నమ్మకం పెట్టడంతో చాలా బాధ్యతగా పెద్ద పెద్ద ఆర్థిక నిపుణులను రప్పించి రెండు మూడు నెలలు పాటు మెదడును కరగదీసామన్నారు. ఎటు చూసినా కటిక చీకటి.. కరెంటు లేదు.. నీళ్లు లేవు.. పంటలు పండవు బ్రతకలేక వలస పోయినవారు కొందరు ఇక్కడే ఉండి చావలేక బ్రతుకుతున్నవారు కొందరు చాలా దారుణమైన పరిస్థితి ఉండేదని ఆయన గుర్తు చేసారు. 15 సంవత్సరాలు మనమందరం ఏకబిగిన పోరాటంతో తెలంగాణను తెచ్చుకున్నామన్నారు. తెచ్చుకున్న తెలంగాణను అనేక రంగాలలో మీ అందరి సహకారంతోని నెం.1 స్థానంకు తీసుకుపోయినమని ఆయన స్పష్టం చేసారు. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, మంచినీళ్ళ రంగంలో తెలంగాణ నెం.1 అన్నారు. పారిశ్రామిక విధానంలో మనకెవరు పోటీ లేరు..సాటిలేరన్నారు. పెట్టుబడులు సాధించడంలో 25 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంలో ప్రథమ స్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు. కేంద్రం సహకారం లేకపోయినా ఇక్కడ ప్రతిపక్షాలు గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డుకోవడానికి ఎన్నో కేసులేసి కుట్రలు చేసిన అన్నిటిని అధిగమించుకుంటూ ఒకటి, ఒకటి చేసుకుంటూ వచ్చినమన్నారు. అద్భుతమైన విజయాలు కొన్ని సాధించినమని, ఆక్రమం అట్టే కొనసాగాలన్నారు. ఎలక్షన్ రాగానే ఏవరో వస్తారు ఏదో చెప్తారు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతారు ఆపద మొక్కులు కూడా మొక్కుతారన్నారు. కొన్ని పార్టీలు వచ్చి మాకు ఒక్క చాన్స్ ఇవ్వమని అడుగుతున్నాయి కదా ఒక్క చాన్స్ ఎందుకు మీకు పది చాన్స్‌లిచ్చిన, ఆరవై ఏండ్లు రాజ్యం మీరే పాలించి ఏమి చేసారంటూ ఆయన ప్రశ్నించారు. దళితులు పేదరికంలో మగ్గుతున్నారంటే మనందరికీ సిగ్గుచేటన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇంకా పేదరికం కమ్ముకుని ఉందంటే దేశమంతా సిగ్గుతో తలదించుకోవాలన్నారు. 60 ఏండ్ల క్రితమే దళితబంధులాంటి పథకం తీసుకువస్తే నేడు నిరుపేదలుగా ఉండేవారా అంటూ ఆయన ప్రశ్నించారు. పెన్షన్ రూ.1000 నుండి ప్రారంభించి రూ.5000 లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం రూ. 500 పెంచుతూ రూ.5 వేల పెన్షన్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నాడు మోటర్లు, ట్రాన్స్‌పార్మర్‌లు కాలేవని..నేడు మోటర్లు కాలే ఊసే లేదని రైతులకు నాణ్యమైను ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని ఆయన తెలిపారు. గౌరవెల్లి మెయిన్ కేనాల్ 15 కి.మీ.తవ్వినారు..ఇంకో 30 కి.మీ.తవ్వాలి దానికి రూ.250 కోట్లు మంజూరై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందరం పట్టుపట్టి దాన్ని ఆరు నెలల్లోనే పూర్తి చేసుకుందాం అన్నారు. మహాసముద్రం గండి ప్రాజెక్టును నిర్మించి భూగర్భ జలాలను పెంచినామని ఆయన తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులు కంటి నిండా నిద్ర పోతున్నారని కడుపు నిండా కరెంటు కల్లాల నిండా వడ్లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రెండు నెలలు వడ్లు కొంటున్న కల్లాల్లో వడ్లు వొడుస్తలేవన్నారు. ప్రపంచంలోనే మిషన్ భగీరథ పథకం ఎక్కడా లేదన్నారు. చిగురుమామడి మండలం డార్క్ ఏరియా ఉండేది మిడ్‌మానేరు నీళ్లతో పచ్చదనంగా మారిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తికి నేనే బాధ్యత తీసుకుంటున్నాని ఎలక్షన్‌లు పూర్తి అవ్వగానే ఆరు నెలల్లోనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నీళ్లు వదిలిపెట్టడానికి మీ ఆశీర్వాదంతో ఇదే హోదాలో వస్తానని ఆయన స్పష్టం చేసారు. శనిగరం ప్రాజెక్టుకు లీకేజీలున్నాయి దానిని మరమ్మతు చేపిస్తానాని ఆయన హామీ ఇచ్చారు. కొత్తకొండ వీరభద్రుడి జాతర ఎంతో అద్భుతమైనదన్నారు. ఆలయాన్ని ఎంతో అద్భుతంగా తీర్చి దిద్దుతామన్నారు. జాతీయ రహదారులు కావాలని కోరడం జరిగిందని ప్రజలు కోరినవి అన్ని చిన్న చిన్న కోరికలేనని అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. దేశానికి మనం మార్గదర్శకం కావాలన్నారు. బీఆర్ఎస్ గెలవడం సతీశ్ ఎంత మంచి ఎమ్మెల్యేనో అందరికీ తెలుసు అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ తలలో నాలుకలాగా ఉంటూ బ్రహ్మాండంగా పని చేస్తూ ఉన్నాడు. ఇటువంటి ఎమ్మెల్యేలు చాలా తక్కువగా ఉంటారన్నారు. సభకు వచ్చిన జనాన్ని చూస్తేనే మీ సతీశ్‌కుమార్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచినట్టేనని ఆయన ధీమా వ్యక్తం చేసారు. హుస్నాబాద్ గెలుపే 95 నుండి 105 సీట్ల మధ్య బీఆర్ఎస్ గెలవడానికి నాంది కావాలన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి గ్రామ గ్రామాన, గడప గడపకు తీసుకెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ఆనంతరం సభ ప్రజల మధ్యలోనే ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌ను అందజేసారు. ఈసమావేశంలో మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సతీశ్ కుమార్, జడ్పీచైర్మన్‌లు రోజాశర్మ, సుధీర్‌కుమార్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

## ఆట మొదలైంది ఇప్పుడు.. కబ్జాలన్నీ బయటకు తీస్తాం

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, అక్టోబర్ 15 : ఆట మొదలైంది ఇప్పుడు.. కబ్జాలన్నీ బయటకు తీస్తామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 30 ఎల్లా పాటు ప్రజలకోసం పని చేశారని అన్నారు. బాలసాని గారిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించామన్నారు. రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో నేను సైతం అంటూ తాను వస్తా అన్నారు. వారికి స్వాగతం సుస్వాగతం అని తెలిపారు. గడచిన 9 ఏళ్లలో ప్రజలను మభ్యపెట్టారు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్ని లక్షల కోట్లు ఎన్నికల్లో ఖర్చు పెట్టినా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడెకరాల మోసం. డబుల్ బెడ్‌రూమ్ మోసం.దళిత ముఖ్యమంత్రి మోసం..అన్ని మోశాలే.. అని మండిపడ్డారు. యువత మొత్తం మనవైపే చూస్తున్నారు. ఆఖరుకు TSPSC కూడా మోసమే అన్నారు. డబ్బు కోసం పేపర్లు లీకు చేసిన ఘనుడు కేసీఆర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులకు కాకుండా పింక్ షర్ట్ వేసుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చుకు న్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువత కలలు కల గానే మిగిలిపో యిందన్నారు. కేసీఆర్ అన్ని సెక్టార్ లలో మోసం చేసాడన్నారు. ఇంది రమ్మ రాజ్యం రాబోతుంది. ఇళ్ల స్థలం తోపాటుగా 5 లక్షలతో ఇల్లు ఇస్తామన్నారు. గ్యారెంటీ కార్డుల గ్యారెంటీ కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు కట్టింది మీ తాతా కేసీఆర్.? గోదావరి పై కట్టిన ప్రాజెక్ట్ లు మీ అయ్యా కట్టాడా? అని నిప్పులు చెరిగారు. ఉచిత కరెంట్ పేటెంట్ మీదా కేసీఆర్ .. ఆ పేటెంట్‌గా రాజశేఖర్ రెడ్డి ది అన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే అన్నారు. మీరేంటో కమ్యూనిష్టులకు ఇటీవలే తెలిసిందన్నారు. అరాచక పాలనకు కేరాఫ్ ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ అంటూ మండి పడ్డారు. ఆట మొదలైంది ఇపుడే.. కబ్జాలన్నీ బయటకు తీస్తామన్నారు. ప్రతీ గజాన్ని కొనుక్కున్న వారికి చెందేలా చేస్తామన్నారు. ఇందిరమ్మ పాలన కోసం అందరం కలిసి పని చేయాలని తెలిపారు.

## 18 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర..

- కొండగట్టు నుంచి ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాలను రచిస్తోంది. ఈ మేరకు ఈనెల 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు 15కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో బస్సు యాత్రకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈసారి ఎలాగైనా తెలంగాణ ఎన్నికలో గెలుపే లక్ష్యంతో బరిలోకి దిగుతున్న కాంగ్రెస్.. కాంగ్రెస్ అగ్రనేతలతో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రకు సిద్ధమైంది. ఈ బస్సు యాత్ర షెడ్యూల్, నిజామాబాద్ వద్ద భారీ బహిరంగసభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 18వ తేదీన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం రాహుల్, ప్రియాంక గాంధీ ప్రచారాన్ని ప్రారంభిస్తారని పీసీసీ తెలిపింది. 18నుంచి 21 వరకు నాలుగురోజుల పాటు 15కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో బస్సుయాత్ర ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. నాలుగు రోజులు సాగే బస్సు యాత్ర ప్రతిరోజు మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కొనసాగేలా కార్యాచరణ రూపకల్పన చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఒక సభ ఉండేలా.. 30 వేలకు తక్కువ లేకుండా జనసమీకరణ చేయాలని నిర్ణయించారు. నిజామాబాద్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తోంది. రైతు సమస్యలు సహా పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేయనుందో ఆ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ఎండగట్టడంతో పాటు ఓటర్లను ఆకర్షించేలా ప్రియాంక, రాహుల్ గాంధీ ప్రసంగాలు ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

రాష్ట్ర నేతలంతా ఐక్యంగా ఉన్నారన్న సంకేతాలను జనంలోకి తీసుకెళ్లడానికి ఆ బస్సు యాత్ర దోహదపడుతుందని పార్టీ అంచనా వేస్తోంది. రెండు, మూడు రోజుల విరామం తర్వాత తిరిగి బస్సుయాత్ర ఉంటుందని పీసీసీ వర్గాలు చెబుతు న్నాయి. ఈ బస్సు యాత్రలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, స్టార్ క్యాంపెనర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి ,ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు తదితరులు బస్సు యాత్రలో పాల్గొం టారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఉత్తమ్, మైనంపల్లి కుటుంబాలకు రెండేసి టిక్కెట్లు..!

హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఉదయం విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఉదయం 55 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రెండు టిక్కెట్లు కేటాయించింది. మైనంపల్లి హన్మంతరావు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు రెండు అసెంబ్లీ టిక్కెట్లు కేటాయించింది.

కాంగ్రెస్ పార్టీ పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి పద్మావతికి టికెట్లు కేటాయించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోదాడ నుంచి పద్మావతికి టిక్కెట్లు కేటాయించింది. హుజూర్ నగర్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. కోదాడ నుంచి పోటీ చేసిన పద్మావతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. గత నెలలోనే కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించింది. మైనంపల్లి హన్మంతరావుకు మల్కాజిగిరి టికెట్ కేటాయించారు. మెదక్ నుంచి హన్మంతరావు కుమారుడు రోహిత్రావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది.

మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి మైనంపల్లి హన్మంతరావుకు బీఆర్ఎస్ టికెట్ కేటాయించింది. అయితే తన కుటుంబానికి రెండు టిక్కెట్లు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరారు. మైనంపల్లి హన్మంతరావుకు మల్కాజిగిరి అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే బీఆర్ఎస్ కేటాయించింది. దీంతో ఆయన బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయారు. రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సానుకూల హామీ రావడంతో మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇచ్చిన మాట ప్రకారం మైనంపల్లి హన్మంతరావు కుటుంబానికి రెండు టిక్కెట్లు కేటాయించారు.

జానారెడ్డి కుటుంబం కూడా రెండు టిక్కెట్లు ఆశించింది. జానా రెడ్డి పెద్ద కుమారుడు జయవీర్ రెడ్డికి నాగార్జునసాగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. మిర్యాలగూడ నుంచి చిన్న కుమారుడు రఘువీర్కు టికెట్ కేటాయించాలని కోరుతున్నారు. అయితే పొత్తు కారణంగా మిర్యాలగూడ సీటును సీపీఎం కోరుతోంది. మిర్యాలగూడ టిక్కెట్టు జానా రెడ్డి కుటుంబానికి కేటాయిస్తారా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. గత ఎన్నికల సమయంలో నాగార్జునసాగర్తో పాటు మిర్యాలగూడ టికెట్ కూడా జానారెడ్డి అడిగారు. కానీ చివరి నిమిషంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కాంగ్రెస్ పార్టీ కృష్ణయ్యకు టికెట్ కేటాయించింది. మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ కృష్ణయ్యను పోటీకి దింపింది. దీంతో నాగార్జున సాగర్ నుంచి జానా రెడ్డి మాత్రమే పోటీ చేయాల్సి వచ్చింది.

మైనంపల్లి హన్మంతరావు కుటుంబానికి రెండు టిక్కెట్లు కేటాయించడం ఉదయపూర్ డిక్లరేషన్కు భిన్నంగా ఉందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఒకే కుటుంబంలో రెండో టికెట్ కేటాయింపునకు సంబంధించి కొన్ని నిబంధనలు రూపొందించారు. కనీసం ఐదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసి ఉండాలి. అయితే గత నెలలోనే కాంగ్రెస్లో చేరిన మైనంపల్లి హన్మంతరావు కుటుంబానికి రెండు టిక్కెట్లు కేటాయించడం చర్చకు దారితీసింది. అయితే పార్టీ అగ్రనేతలు రాహుల్, సోనియా గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ను పక్కనబెట్టి టికెట్లు కేటాయించే వెసులుబాటు కూడా ఉందని పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ నుండే మునుగోడులో పోటీ చేస్తా

చౌటుప్పల్, అక్టోబర్ 15 (మనం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, బీజేపీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తాను బీజేపీ పార్టీ నుండి మునుగోడు లో పోటీ చేస్తానన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కేసీఆర్ కౌరవ సైన్యంపై నైతిక విజయం మునుగోడు ప్రజలు తనకు అందించారన్నారు. ఎంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు మంత్రులు వచ్చినా గాని 87 వేల ఓట్లు వేసి నైతిక విజయం మునుగోడు ప్రజలు ఇచ్చారు వారికి అండగా వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుండే పోటీ చేసి గెలుస్తానన్నారు. కొందరు కుట్రపూరితంగా కావాలని తనపై సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నానన్నారు.

కేసీఆర్, రేవంత్ రెడ్డి లను తెలంగాణ ప్రజలు నమ్మరు వాళ్లిద్దరూ ఒక్కటేనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకే పార్టీ 2018 ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలే ఒక్కటేనని అన్నారు. 2018 ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆరెస్ పార్టీలో చేరారని.. ఇప్పుడు కూడా అదే జరుగుతదని, ప్రజలు మరోసారి ఈ రెండు పార్టీల చేతిలో మోసపోయేందుకు సిద్ధంగా లేరని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# క్రీడలు సమాఖ్య స్ఫూర్తిని పెంపొందిస్తాయి

- డిఇ మధుసూదన్, హెచ్ఎం జల్లా లక్ష్మీనారాయణ



తొర్రూరు, అక్టోబర్ 15, (మనం న్యూస్): క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు సమాఖ్య స్ఫూర్తిని సహకార భావాన్ని పెంపొందిస్తాయని ఎలక్ట్రికల్ డిఇ మధుసూదన్ స్థానిక తొర్రూరు హై స్కూల్ హెచ్ఎం జల్లా లక్ష్మీనారాయణ పెద్ద వంగర హెచ్ఎం ఎర్రోజు విజయ్ కుమార్ అన్నారు. ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్థానిక తొర్రూర్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న దసరా కప్ వాలీబాల్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ జీవితంలో ఆటలు ఒక భాగం కావాలని అప్పుడే ఆరోగ్యవంతమైన శరీరం తయారవుతుందని అన్నారు తొర్రూరు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ప్రాంతాలలో ఉండే ఉపాధ్యాయ మిత్రులందరు సంఘటితంగా వయోభేదం లేకుండా ఆటలాడటం స్ఫూర్తిదాయకం దీనివల్ల ఉపాధ్యాయుల్లో సమాజంలో సమాఖ్య స్ఫూర్తితో పాటు సహకార భావం పెంపొందుతుందని అన్నారు అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఈ క్రీడను మరింత బలోపేతం చేస్తూ జిల్లా స్థాయిలో కూడా టోర్నమెంట్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని అన్నారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతిని కొండం జనార్ధన్ 5116 అందించగా ద్వితీయ బహుమతిని 3116 ఎలక్ట్రికల్ డి ఈ మధుసూదన్, తృతీయ బహుమతిని 2116 నరేష్ అందజేశారు. కాగా దసరా కప్ ప్రథమ బహుమతిని నాగరాజు అండ్ టీం ద్వితీయ బహుమతిని సంతోష్ అండ్ టీం తృతీయ బహుమతిని మహేష్ టీం అందుకున్నారు అదేవిధంగా ఆటల్లో పాల్గొన్న ప్రతి ఆటగాడికి ప్రత్యేకమైన బహుమతిని అందజేశారు కాగా ఆర్థిక సహకారం అందించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించినటువంటి జనార్ధన్ గారికి మధుసూదన్ గారికి నరేష్ కి మరియు హెచ్ఎం లక్ష్మీనారాయణకి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూర్ గౌరవాధ్యక్షులు ఎర్రోజు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, సమన్వయకర్తలు రాయిపెల్లి యాకయ్య ఉడుగుల మధుకర్ వివిధ టీమ్‌ల ఆటగాళ్లు సంతోష్ కొమ్మనబోయిన వెంకన్న రఘు రంజాన్ ఆడేపు రవికుమార్ జోగు వెంకన్న గుర్రం వెంకన్న లింగరాజు విజయ్ నవీన్ నాగరాజు కొండం జనార్ధన్ మురళి లింగమూర్తి దర్గా హుస్సేన్ రవి వెంకటరెడ్డి జాఫర్ అలీ యాక సాయి సురేష్ వెంకటేశ్వర్లు ఎంపైర్లు చెడుపాక ఐలయ్య గండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



తొర్రూర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల మృతి చెందిన పెండెం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబని పరామర్శించి, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ కౌన్సిలర్లు భూసాని రాము, గజానంద్, సంజీవ, మాజీ పట్టణ అధ్యక్షులు సోమయ్య, మనోహర్, బొమ్మన బోయిన రామ్మూర్తి, భాస్కర్ రెడ్డి, కంచర్ల వెంకటాచారి, తంగిళ్ళపల్లి సోమసత్తయ్య, నల్లకుంట సుదర్శన్, నడిగడ్డ మ. దు, బసనపోయిన రాజేష్, ధర్మారపు మహేందర్ పాల్గొన్నారు

## చిరంజీవిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు



కురవి, అక్టోబర్ 15, (మనం న్యూస్): నేడు హన్మకొండ కృతుంగ బంక్వెట్ హాల్ లో జరిగిన మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గార్ల పాటి భరద్వాజ్ రెడ్డి కుమారుని డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి వెంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు బండి యతిరాజ్,బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు బానోత్ రమేష్, బిసి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్, ఎస్టి సెల్ కురవి మండల అధ్యక్షులు బానోత్ రాము,బిఆర్ఎస్వి జిల్లా సీనియర్ నాయకులు బానోత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఎస్ జీ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి



తొర్రూరు, అక్టోబర్ 15, (మనం న్యూస్): క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్.జీ.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు.గత కొద్దిరోజులుగా డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో ఎస్ జీ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొనగా అండర్ 19 బాలుర విభాగంలో నల్గొండ జిల్లా విజేతగా నిలిచింది. రన్నరప్ గా రంగారెడ్డి స్థానాన్ని నిలుపుకుంది. బాలికల విభాగంలో మహబూబ్ నగర్ విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో మెదక్ నిలిచింది.అండర్ 17 విభాగంలో విజేతగా నిజామాబాద్ నిలవగా, ద్వితీయ స్థానంలో నల్గొండ నిలిచింది. బాలికల విభాగంలో మహబూబ్ నగర్ నిలవగా, ద్వితీయ స్థానంలో నల్గొండ నిలిచింది.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడల అభివృద్ధి లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో మినీ స్టేడియంల నిర్మాణం చేస్తుందన్నారు. ఇప్పటికే 50 శాతం స్టేడియాల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడా పాలసీని తయారు చేయటానికి సీఎం కేసీఆర్ క్యాబినెట్ సబ్ కమిటీని నియమించారని గుర్తు చేశారు. దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని రూపొందిస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్లో రాణించిన క్రీడాకారులకు గత ప్రభుత్వాలు నామ మాత్రంగా సహాయ సహకారాలు అందించాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నామన్నారు. క్రీడాకారులకు ఉన్నత విద్యలో ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు.రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల పట్ల సంబరాలు



మహబూబాబాద్, అక్టోబర్ 15, (మనం న్యూస్): టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ఆదివారం విడుదల చేయడంతో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పట్టణంలోనినెహ్రూ సెంటర్‌లో టపాకుల పేల్చి జై టిఆర్ఎస్ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చేపట్టిన సంక్షేమ పథకాలు దశలవారీగా పొడిగించి ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంకన్న ఎండి ఫరీద్ గద్దె రవి చిట్యాల జనార్ధన్ పెద్ది అనిల్ గుణగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలైన సందర్భంగా సంబరాలు



కురవి, అక్టోబర్ 15, (మనం న్యూస్)ః కురవి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కురవి గ్రామఅధ్యక్షులు కొనతం విజయ్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కురవి గ్రామ ఎంపీటీసీ చిన్నం భాస్కర్ కురవి గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కాట్యాల వీరన్న వార్డు సభ్యులు ఇరుగు వెంకన్న. కార్యవర్గ సభ్యులు దడిగల.రాజేందర్. కోనేటి వీరన్న మోకర వెంకన్న పిడమర్తి ఉపేందర్ ఇరుగు సత్యం దడిగల వీరభద్రం కోనేటి శ్రీను దడిగల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

- అభినహితో కబీ నహి బస్ పరో కార్యక్రమం ప్రారంభం



మహబూబాబాద్, అక్టోబర్ 15, (మనం న్యూస్)ః తెలంగాణ ఆర్టీసీ సంస్థ పండుగల సందర్భంగా ప్రయాణికులకు బంపర్ ఆఫర్లను ప్రకటించింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాన్ని మహబూబాబాద్ డిపోలో బియ్యం జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ. టి.ఎస్.ఆర్. టి.సి. ఎండి వి సీ సజ్జనార్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిపోలో జి. ఎఫ్. సి. జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. అక్టోబర్ 15వ తేదీ నుండి జనవరి 23వ తేదీ వరకు బస్సులలో అత్యధికముగా ప్రయాణికులను ఎక్కించుకుని ఎక్కువ ఆదాయము సమకూర్చి మహబూబాబాద్ డిపోను రీజనల్ స్థాయిలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. అభి నహితో కబీ నయా స్లోగన్ ఆర్టీసీ ఉద్యోగులందరూ పాటించాలని కోరారు. మహబూబాబాద్ డిపో నుండి హైదరాబాద్ కు 5 ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రాఖీ పండుగ డ్రా తరహాలో ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మరియు 28 నుండి 30 వరకు ప్రయాణం చేసిన వారి టికెట్లను బస్టాండ్‌లో గల గిఫ్ట్ బాక్స్ లో ఫోన్ నెంబర్ రాసి వేయాలని సూచించారు. ఈ డ్రాలో గెలిచిన వారికి గిరిజన స్థాయిలో ఐదుగురు మహిళలకు ఐదుగురు పురుషులకు ఒక్కొక్కరికి 9900 రూపాయల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ సంస్థకు సహకారాన్ని అందించాలని డిపో మేనేజర్ కోరారు.

## పేదల పక్షపాతి కెసిఆరే

- బిఆర్ఎస్ మేనిఫెస్టోతో కంగుతిన్న వివిధ పార్టీలు
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, అక్టోబర్ 15, (మనం న్యూస్)ః బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోని చూసి వివిధ పార్టీల నాయకులు షాక్ కు గురయ్యారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు ఆశాజనకంగా ఉన్నదని మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొనియాడారు. ఈ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు కంగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నేతృత్వంలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమైందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరిరావు, మాజీ ఫాక్స్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షులు బంధు వెంకన్న, నాయకులు శ్రీరాం సుధీర్, సలిదండి సుధాకర్, బొమ్మరబోయిన రాజు, జ్ఞానేశ్వర చారి, బోనగిరి లింగమూర్తి, రెడ్డబోయిన గంగాధర్, ఏదునూరి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



మహబూబాబాద్, అక్టోబర్ 15, (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాధం భవనంలో గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నెలల నుండి పది నెలల వరకు జీతాలు పెండింగ్ లో ఉండటం వలన కార్మికులు పండుగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కార్మికుల పరిస్థితి గమనించి వెంటనే కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, కార్మికులందరికీ యూనిఫామ్, బూట్లు, బ్లౌజులు, భద్రత పరికరాలు, ప్రతినెల సబ్బులు, నూనెలు అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి నాయకులు మొయినుద్దీన్, ఉపేంద్రాచారీ, సుధాకర్, లతీఫ్, కుమారస్వామి, కనకలక్ష్మీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తపాల శాఖ రిటైర్డ్ ఉద్యోగి భద్రయ్య చారిని సన్మానించిన ఉషా దయాకర్ రావు



పెద్దవంగర, అక్టోబర్ 15, (మనం న్యూస్): తపాల శాఖలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి పదవీ విరమణ పొందిన బోగోజు భద్రయ్య చారిని ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు శాలువాతో సన్మానించారు. ఆదివారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరిగిన పెద్ద వంగర తపాల శాఖలో పనిచేసిన భూగోలు భద్రయ్య చారి పదవీ విరమణ కార్యక్రమంలో తపాల శాఖ డిపార్మెంటు అధికారులు పాల్గొని మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో భద్రయ్య చారి చేసిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, పెద్దవంగర సర్పంచ్ లక్ష్మి, బిజెపి జనగాం జిల్లా కార్యదర్శి కె ఎస్ ఆర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, పాలకుర్తి ఎంపీపీ నాగిరెడ్డి,తపాల శాఖ అధికారులు, పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి గడప గడపకు బీజేపీ



పెద్దవంగర, అక్టోబర్ 15, (మనం న్యూస్): ఇంటింటికి గడప గడపకు బీజేపీ 4వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా బిఆర్ఎస్‌కు అమ్ముడు పోతారన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమలావుతున్న పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలే అని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని ప్రలోబాలు పెట్టినా మందు డబ్బులు ఇచ్చిన తీసుకొని ప్రతి యూరియా బత్తా మీద 1500 ప్రతి బత్తా మీద 2500 సబ్సిడీ ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము మండల అధ్యక్షులు బొమ్మరాబోయిన సు. దాకర్ ఉడుత శ్యామ్ కొయ్యది ముకేశ్ తలరీ సోమయ్య జలగం ఆనంద్ పార్టీ కరకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బిఆర్ఎస్‌లో చేరికలు

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



తొర్రూరు, అక్టోబర్ 15, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లూరి కళావతి, కల్లూరి వెంకన్న, పట్నం శెట్టి వెంకన్న, కొండపల్లి కౌసల్య తదితరులు, హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల హర్షనీయం

- భారాస శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు



దంతాలపల్లి, అక్టోబర్ 15, (మనం న్యూస్); తెలంగాభవన్ లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బారాస ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రంలో బారాస నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బారాస మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ నాయిని శ్రీనివాస్ రెడ్డి,బారాస యువజన మండల అధ్యక్షులు వీరబోయిన కిషోర్,బారసా సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ,భారాస బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్నోటి బాలాజీ మండల యువజన ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,మండల ఉపాధ్యక్షులు అంకం సోమేశ్వర్ నాయకులు సంజీవరెడ్డి,ఎల్లు కృష్ణారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు రొయ్యాల సురేష్ మరియు బారాస నాయకులుఅంకం సతీష్ సందు లింగన్న నరసయ్య గుమ్మడవెల్లి ఉప్పలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు, గడ్డం వెంకన్న బారాస నాయకులు గుండె రామ నరసయ్య,మంగి రామ్మూర్తి రాచకొండ రామ్మూర్తి తాటిమల్ల అనంత రాములు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య దుబాకుల సత్తయ్య,బారాస వైస్ ప్రెసిడెంట్ పులుసు చంద్రమౌళి,వల్లపు యాకయ్య, బారాస గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు నెమ్మది యాకయ్య, ప్రధాన కార్యదర్శి మద్దిరాల సాయి కుమ్మరికుంట్లసోషల్ మీడియా అధ్యక్షులు మంగి సంపత్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): నేడు మహబూబాబాద్ జిల్లాలో జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శశాంక ఆదివారం ఒ ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా అధికారులందరు ఎన్నికల విధులలో సమాయత్తం అయినందున సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కె.శశాంక తెలిపారు.

## కోట మైసమ్మ ఆలయంలో వైభవంగా ప్రారంభమైన దేవి నవరాత్రులు



కారేపల్లి రూరల్, అక్టోబర్ 15, (మనం న్యూస్): మండల పరిధి లోని ఉసిరికాయల పల్లిలోని శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ, పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ ఆదివారం నుండి 23వ తేదీ సోమవారం వరకు అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుపబడునని తెలిపారు. భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కొండకింది వేణుగోపాలచార్యులు, అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, సాయిరాం శర్మ, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్ చౌహాన్, లలిత్ సాయి పర్సా, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఓల్డ్ క్లాత్ బ్యాంక్ పాత వస్త్రాలు దానం ఇచ్చిన వారికి కృతజ్ఞతలు: లంకా కొండయ్య





మధిర, అక్టోబర్ 15, (మనం న్యూస్): మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య బృందం లంకా సేవా ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం నుండి అనేక మందికి కావలసిన వారికి బట్టలు పంపిణి కార్యక్రమం మరియు వివధ దాతలు నుండి దుస్తులు సేకరణ జరుగుతుంది. ఇందులో భాగంగా మధిర పట్టణ, మధిర ప్రాంత పరిధిలో అనేక మంది వివిధ దయార్ద హృదయులు దాతలు విశ్రాంతి ఇంజినీరు లెట్ చెడె రామారావు సతీమణి చెడె రాజ్యలక్ష్మి. విశ్రాంత హెచ్ఎం యండ్రపల్లి పద్మావతి కుటింభికులు విశ్రాంత ఉపాధ్యాయులు వి. వి గోపాలరావు,ప్రముఖ ఆర్య వైశ్య కుటింభికులు పల్ల పోతుల భార్గవ్ చిన్నాం ధరణి. కార్పెంటర్ కుటింభికులు రాజులు (చారీ )బ్రహ్మం నాగ భూషణం వెంకట్ కృష్ణా ఐరన్ షాప్ సురేష్ అవదానుల రామకృష్ణశాస్త్రి మేడేపల్లి నాగేశ్వరావు, సత్యసాయి వాలంటీర్ మురళి ఇంకా అనేక మంది దాతలు మంచి సహృదయంతో ఈ బ్యాంక్కు తెచ్చి బట్టలు దానం చేస్తున్నారు. ఈ బట్టలను ఎవరికి అవసరం వున్నదో వారి దీన పరిస్థితిని బట్టి వారి వద్దకు వెళ్లి ఇవ్వటం కొంతమంది ఇక్కడకు వచ్చి వారికి నచ్చిన బట్టలు తీసుకొని వెళుతున్నారు. ఇలాంటి మానవ సేవే మాధవ సేవగా భావించి వస్త్రదానం అందరు చేయాలి అని లంకా కొండయ్య వివరించారు.

## గిరిజనుల ఆశీస్సులతో వైరా బరిలో

- దేవిలాల్ నాయక్



కారేపల్లి రూరల్, అక్టోబర్ 15, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల ఆశీస్సులతో వైరా నియోజకవర్గంలో పోటీ చేస్తానని బంజారా జెఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూక్యా దేవిలాల్ నాయక్ తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని రేలాకాయలపల్లి గ్రామంలో బంజారా నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి గా వైరా నియోజకవర్గంలో నామినేషన్ వేసినట్లు తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి రాములు నాయక్ కోసం నామినేషన్ ఉపసంహరించుకొని రాములు నాయక్ గెలుపుకోసం కృషి చేశానన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకునిగా నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో అండగా ఉన్నానన్నారు. వైరా నియోజకవర్గంలో అత్యధికంగా లంబాడా ఓట్లు ఉన్నా అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రాధాన్యత ఇవ్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. గిరిజన రిజర్వేషన్లను పది శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన బిల్లు పెండింగులో ఉండటం వలన గిరిజనులు నష్టపోతున్నారన్నారు. జిఒ నంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టివేయటంతో ఏజన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదని దేవిలాల్ నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ స్థానికులకు టిక్కెట్ ఇవ్వకుండా ఇతర నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు టిక్కెట్ కేటాయిస్తే స్థానికుడిగా గత పదేళ్లుగా బంజారాలకు సేవచేస్తున్న నేను పోటీలో ఉంటానని స్పష్టంచేశారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్ననాని ఆశీర్వదించాలని దేవిలాల్ నాయక్ బంజారా సమాజాన్ని కోరారు.

## పినపాక నియోజకవర్గం బరిలో జనసేన



బూర్గంపహాడ్, అక్టోబర్ 15, (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ జనసేన పార్టీ కూడా పోటీ చేస్తుందని పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కొసన అంకబాబు తెలిపారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా జనసేన పార్టీ బలంగా ఉంది. చిరంజీవి అభిమానులతో పాటు జనసేన అభిమానులు కూడా భారీగా వున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జీరో పాలిటిక్స్ పట్ల ప్రజలు ఆకర్షణ అవుతున్నారని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



ఎర్రుపాలెం, అక్టోబర్ 15, (మనం న్యూస్): మండల పరిధిలోని మామునూరు గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ పౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు 1) మహాల క్ష్మి మహిళలకుప్రతి నెల 2,500,500రూ లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 2) రైతు భరోసాప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15,000రూ, వ్యవసాయ కూలీలకు 12,000రూ, వరి పంటకు 500రూ బోనస్ 3) గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 4) ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు, ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం 5) యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ 6) చేయూత 4000 నెలవారి పింఛన్,10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసే పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి, బండారు నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు కృష్ణారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, మధిర అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, బెజ్జం శ్రీకాంత్, మండల, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష మండల కాంగ్రెస్ నాయకులు వెజండ్ల సాయి కుమార్, యన్నం పిచ్చిరెడ్డి, శీలం వెంకట రామిరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, బుర్రా నారాయణ, సగ్గుర్తి వెంకట నారాయణ, సామినేని హనుమతురావు, కంచర్ల వెంకట నర్సయ్య, దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ శ్రీనివాసరావు, వెర్రి వెంకట రావు, గూడెటి బాబురావు, వెజండ్ల శ్రీనివాసరావు, మేరీ చెన్నయ్య, పసుపులేటి వెంకట నారాయణ, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, పిల్లి బోసు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నంద్రు జనార్దన్, దేశపోగు రోశయ్య, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ సుధాకర్, నందిగం సందీప్, మేకల రమేష్, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు, గంటా తిరుపతమ్మ, రజియా బేగం, సర్పంచ్ లు, వేమిరెడ్డి అనురాధ, వడ్లకుంట పద్మ, యరమల వెంకట రెడ్డి, బూసిపల్లి వెంకట రెడ్డి, తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## అలువు కానీ హామీలతో ఓటర్లను మాయ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరావు



ఏన్కూరు, అక్టోబర్ 15, (మనం న్యూస్): బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అలువుకాని హామీలిస్తూ ఓటర్లను మాయచేసి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు అన్నారు. ఆదివారం ఏన్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. కేసీఆర్ గతంలో ఇచ్చిన ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలిచ్చి పది సంవత్సరాలు పూర్తయినా కూడా అమలుకు నోచుకోలేదని, మళ్లీ కొత్త పథకాలను ప్రకటించి ప్రజలను మోసం చేద్దామనుకుంటే కేసీఆర్ గారడీ మాటలను నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ప్రజల నెత్తిపై రూ. 6 లక్షల కోట్ల అప్పు వేశారని మండిపడ్డారు. హైదరాబాద్లో ఉన్న భూములన్నింటినీ తెగనమ్మి ఉచిత పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకు న్నారని ఆరోపించారు. తెలంగాణ ఖజానా ఖాళీ అవడంతో గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలకే దిక్కులేదని, ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్, కేసీఆర్లు మరి కొన్ని ఉచిత హామీను గుప్పించారని, వీటికి నిధులెక్కడి నుండి తీసుకొస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్లు మాయమాటలు చెప్పి ఓట్లెయించుకుందామంటే తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలో రోజు రోజుకూ బీజేపీ బలపడుతోందని బీఆర్ఎస్, కాంగ్రెస్లను పక్కనపెట్టి తెలంగాణ ప్రజలు గోల్కొండపై ఖాషాయా జెండా ఎగురవే సేందుకు సన్నద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, ప్రధాన కార్యదర్శిలు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, ఉపాధ్యక్షుడు మోరెబోయిన కృష్ణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా..

- ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో సంబరాలు
- బిఫాం ఇచ్చినందుకు సిఎంకు కృతజ్ఞతలు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆదివారం కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ తరపున ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుకు సీఎం చేతులమీదుగా బిఫాం ఇచ్చినందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిఎం కెసిఆర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుకు బిఫాం ఇచ్చిన సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్కు చూచి చేరుకుని టపాకాయలు కాలుస్తూ, స్వీట్లు పంచుకొని జై కేసీఆర్, జై కేటీఆర్, జై వనమా అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల దిమ్మతిరిగే పోయేలా ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదలతో రాష్ట్రంలో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందు బరిలో టీడీపీ ముద్రగడ వంశీ



ఇల్లందు, అక్టోబర్ 15, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో ఇల్లందు నుండి టిడిపి పోటీ చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరలోప్రకటించునున్నామని వారు తెలిపారు. ముద్రగడ వంశీ, టేకులపల్లి నుండి గుడిపూడి మోహనరావు, ఇల్లందు నుండి పాలమాలు బాలకృష్ణ, భయ్యారం నుండి కోటేశ్వరరావు, ఇల్లందు మండలం నుండి కారు నర్సన్న, గార్ల నుండి పిడమర్తి రమేష్, కామేపల్లి నుండి కోమినేని సత్యనారాయణ మండల బాధ్యులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో బలంగా ఉందని, గతంలో ఇక్కడ ఏమ్మెల్యే గా గెలిచామని అన్నారు. అలాగే రెండు సార్లు రెండో స్థానంలో నిలిచామని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని, ఈ ఎన్నికల్లో బరిలో ఉంటున్నాం అని, ఆ దిశగా మా కార్యాచరణ ఉంటుంది అని వివరించారు. ఇప్పటికే ఆశవహుల పేర్లను రాష్ట్ర పార్టీకి పంపించామని తెలిపారు. ఆశవాహులు టేకులపల్లి నుండి వాసం విజయ, ఇల్లందు మండలం నుండి విద్యార్థి సంఘాం రాష్ట్ర నేత చాందావత్ రమేష్ బాబు, గార్ల నుండి లక్ష్మియ్య కామేపల్లీ నుండి బానోత్ రమేష్ ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పనూతల రాజేందర్ గౌడ్, శ్యామ్ తీవరి, అయ్యారి నాగరాజు, కొబ్బరి శివ,మోహన్ లోద్, రాంగోపాల్ లోద్, దేశవత్ శ్రీహరి, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, వినీత్, శ్రీవేద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లించాలి

- ఎన్నికల కోడ్ పేరా వాయిదా వేయటం సరికాదు
- కాంట్రాక్టు కార్మికులకు బోనసు ఇవ్వాలి
- జిఎల్ బికే ఎస్ ప్రధాన కార్యదర్శి సీతా రామయ్య



ఇల్లందు, అక్టోబర్ 15, (మనం న్యూస్): 2022-23 సం.రానికి సింగరేణి కార్మికుల కష్టార్జితంతో సాధించబడిన లాభాల నుండి 32 శాతం బోనసును ఈనెల 16న చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించిందని, ఈ నెల 4న యాజమాన్యం చేసిన ఈ ప్రకటనకు ఎన్నికల కమిషన్ 9న విడుదల చేసిన ఎన్నికల కోడ్కు ఎంత మాత్రం సంబంధం లేనిదని ఇల్లందు జి.ఎల్.బి.కే.ఎస్. ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య పేర్కొన్నారు. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, బోనసు, గ్రాట్యూటి లాంటివి స హజసిద్ధమైన పారిశ్రామిక వ్యవహారాలకు సంబంధించిన విషయా లన్నారు. సింగరేణి యాజమాన్యం లాభాల బోనస్ చెల్లించకుండా ఎన్నికల కోడ్ను అడ్డం పెట్టుకోవడం సరైనది కాదన్నారు. ఈ నెల 16న చెల్లించాల్సిన లాభాల బోనసు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నగని కార్మికులకు యాజ మాన్యం విడుదల చేసిన సర్క్యులర్ నిరాశను కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ ను ఇప్పూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని వెంటనే బోనసు చెల్లింపు నిలిపివేత సర్క్యులర్ను ఉపసంహరించుకోవాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు బోనసు చెల్లించడానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దేవీ నవరాత్రి మహోత్సవాల్లో ప్రముఖులు



బూర్గంపాడు, అక్టోబర్ 15, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీలోగల బసప్ప క్యాంపు నందు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా దుర్గామాతను దర్శి దర్శించుకున్న ప్రముఖ ఐ.టి.సి. కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ లక్ష్మి దంపతులు,ఐటీసీ హెచ్ ఆర్ జి యం చెంగల్ రావు, ఐటీసీ కాంట్రాక్టర్ జలగం చంద్రశేఖర్, మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి టివి5 రిపోర్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి గోత్రనామార్చనలు కావించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆరవ సంవత్సరం బసప్ప క్యాంపులో 9 అడుగుల బతుకమ్మ ఏర్పాటు చేసుకొని రోజు సాయంత్రం బతుకమ్మ వద్ద ఆటపాటలు జరుగుతున్నాయి. అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యేక పూజలు జరిగాయి.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు



కారేపల్లి రూరల్, అక్టోబర్ 15, (మనం న్యూస్): దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఆదివారం అమ్మవారి నవరాత్రులు అంగారంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. కారేపల్లిలో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం, శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాలయంలో, కారేపల్లి మెయిన్ రోడ్డు వద్ద దుర్గాదేవి భక్తమండలి, కారేపల్లి క్రాస్ రోడ్ లోని ఎర్రమ్మ తల్లి ఆలయ సమీపంలో గ్రామస్తులతో పాటు మండలంలోని అనేక గ్రామాలలో దుర్గాదేవి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొ దటిరోజు అమ్మవారు భక్తులకి బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చింది నవరాత్రులపాటు అమ్మవారు పలు రకాల అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. క్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గడిచిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందోత్సవంలో సమ్మేళనం



తిరుమలాయపాలెం, అక్టోబర్ 15, (మనం న్యూస్): తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత బాల్యమంతా స్కూల్లోనే గడుస్తుంది అలాంటి బాల్య వయసులో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 37 సంవత్సరాల తర్వాత ఒకచోట ఏకమై వారి మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు ఎంతో ప్రేమ అభిమానాలతో చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటూ పలకరించుకుంటూ వారి అనుభవాలను ప్రస్తుతం ఉన్న వారి పరిస్థితిని ఒకరినొకరు తెలుపుకుంటూ ఎంతో ఆనంద పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది కూసుమంచి మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్ హైస్కూల్లో 85 86 పదో తరగతి చదివిన విద్యార్థులు అంత ఏకమయ్యారు 37 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులు కలవటం వారి మనసులో ఉన్న భావాలను ఒకరినొకరు పంచుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు మొదట అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎంతో ఘనంగా సన్మానించిన అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు కొందరు అప్పటి చదివిన విద్యార్థులు కుటుంబంతో సహా హాజరై సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామారావు విశాలక్ష్మి పి ఈ.టి. సత్తిరెడ్డి క్రాఫ్ట్ టీచర్ బుచ్చిరెడ్డి విద్యార్థులు డి.వి.రమణ ఏ. వీరస్వామి జి. దుర్గయ్య బానోతు రాంబాబు కూరపాటి సుధాకర్ ఏ. వెంకటేశ్వర్లు సిహెచ్ రమేష్ వెంకయ్య భగవాన్ దాస్ శ్రీనివాస్ రెడ్డి పప్పుల శ్రీనివాసరావు అంతోటి వెంకన్న వెంగళరావు నరసింహారావు మందులు వీరస్వామి మందుల ఎల్లయ్య లతా రాధా సావిత్రి సులోచన పాల్గొన్నారు

## అన్నివర్గాలకు ఆమోదయోగ్యంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో



అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 15, (మనం న్యూస్): టిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించడంతో మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని, పేద, సాదా, మధ్యతరగతి, ప్రజలకు ప్రయోజనాత్మకంగా, ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగకరంగా మ్యానిఫెస్టో అని తయారు చేశారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు, భారత రాంబాబు, మామిళ్ళపల్లి పెద్ద లక్ష్మణరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, వీరబోయిన అప్పారావు, భూపతి నరసింహారావు, ఆచ్చిన రామకృష్ణ, లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మెనిఫెస్టో పట్ల సంబరాలు



మంచిర్యాల, అక్టోబర్ 15, (మనం న్యూస్ ): బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మెనిఫెస్టోతో పాటు ఆయన చేతుల మీదుగా ఎమ్మెల్యే బాల్క సుమన్ పార్టీ బి ఫారం అందుకున్న నేపథ్యంలో ఆదివారం భీమారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మేనిఫెస్టో ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఉందని పేర్కొంటూ కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు .

## బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



నస్పూర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాలకు అనుకూలంగా మేనిఫెస్టో ప్రకటించారని హర్షిస్తూ నస్పూర్ మున్సిపాలిటి పరిధిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం సింగపూర్ మాజీ సర్పంచ్ రాజేంద్రపాణి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో ప్రకటించిన తర్వాత ప్రజల స్పందన బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు కొండపర్తి శంకర్, గుమ్మడి శ్రీను, మండల సహాయ కార్యదర్శి ఐతరాజు, లీడర్లు కుమ్మం రాజేశ్వర్ రెడ్డి. జంగంపల్లి శేఖర్, రఫీఖాన్, మహేందర్, దాసరి అఖిల్, గోపతి తిరుపతి, పెరిక.సత్తయ్య. డాక్టర్ సురేష్, బినా స్వామి, ప్రవీణ్, జక్కుల సాగర్ పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనతో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



సిర్పూర్ టి, అక్టోబర్ 15, (మనం న్యూస్): సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మెనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అలాగే కోనేరు కోనప్పకు బిఆర్ఎస్ బిఫాం ఇచ్చిందుకు హర్షిస్తూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సిర్పూర్(టీ)లో గులాబి జెండా మరోసారి ఎగరేయాలని, ఎమ్మెల్యేగా కోనేరు కొనప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు ఖిజర్ హుస్సేన్, చీలపల్లి సర్పంచ్ బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ తోట మహేశ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి



నస్పూర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని నస్పూర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్‌లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన జర్నలిస్టులు మాట్లాడుతూ, మందమర్రిలో శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో జర్నలిస్టులపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తక్షణమే సుమన్ జర్నలిస్టులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజ్ కుమార్, నారాయణరెడ్డి, రామక్రిష్ణ, వైద్య శ్రీనివాస్, కే. శ్రీనివాస్, సమ్మయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు పాదయాత్రతో తరలిన టిఆర్ఎస్ శ్రేణులు



చిగురుమామిడి, అక్టోబర్ 15, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కెసిఆర్ ప్రజా ఆశీర్వా సభకు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు పాదయాత్రగా తరలివెళ్లారు. మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాదయాత్ర ద్వారా సభా స్థలికి చేరుకున్నారు.

# బాల్క సుమన్ వ్యాఖ్యల పట్ల నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

రామకృష్ణాపూర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): మందమర్రిలో శుక్రవారం జరిగిన బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తాజా మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ పాత్రికేయులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆదివారం స్థానిక అంగడి బజార్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం ముందు క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లాడెన్ మాట్లాడుతూ బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రామిళ్ళ శ్రీనివాస్,కోశాధికారి పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రామిడి సాయి సృజన్, జాయింట్ సెక్రెటరీ పోలు దాసరి శ్రీనివాస్,క్లబ్ ఇన్చార్జి చొప్పదండి జనార్ధన్, క్లబ్బు సభ్యులు అనిల్, రాకేష్, బీజేపి నాయకులు జంగపల్లి మల్లయ్య, సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లై ఓవర్ నిర్మాణం విషయంలో మాట తప్పిన ఎమ్మెల్యే

- జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల, అక్టోబర్ 15, (మనం న్యూస్): స్థానిక లక్ష్మి టాకీస్ నుంచి రాజీవ్ నగర్ వెళ్లే దారిలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేస్తానని 4 ఏళ్ల కింద హామీనిచ్చిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దాన్ని విస్మరించి, కేవలం అండర్ బ్రిడ్జిని కట్టిపించి చేసి చేతులు దులుపుకున్నారని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. ఆదివారం రఘునాథ్ అండర్ బ్రిడ్జిని పరిశీలించి, రాకపోకలు సాగించే వాహన,పాదచారుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ వర్షం పడితే చాలు నీరు నిలవడం కంకర బయటికి వచ్చి రాకపోకలు సాగించేవారు నానా ఇబ్బందులు పడుతున్నారని, బయటికివేల్లె పరిస్థతి లేదని, సంబదిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన మరమ్మత్తులు చేయించడం లేదని అన్నారు. ప్రతి రోజు వందలాది మంది వెళ్లి వచ్చే దారి కావడంతో ఈ రోజు బీజేపీ రాజీవ్ నగర్ కార్యకర్తలు శ్రమదానం చేసి వాహనాల రాకపోకలకు బ్రిడ్జి కింద కంక్కర మరియు మోరం పోయించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే ఫ్లై ఓవర్ కట్టాలిసిందే అన్నారు. తమకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఫ్లై ఓవర్ నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- సిపి సుబ్బరాయుడు



కరీంనగర్ క్రైం, అక్టోబర్ 15, (మనం న్యూస్): ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో హెచ్చరించారు. నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారు తరువాత జరుగబోయే ఎన్నికల్లో కూడా ఎలెక్టోరల్ నేరస్థులుగా పరిగణించబడి వీరిపై నిఘా, బైండోవర్లు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏదేని రాజకీయ పార్టీ ఎన్నికల నియామావళి అనుసారం అనుమతి పొంది ముందస్తుగా సమాచారం అందించిన యెడల వారికి నిర్దేశిత స్కేల్‌కు అనుగుణంగా ముందస్తు బందోబస్త్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరు అయిన అనుమతి లేని మీటింగ్‌లు, ర్యాలీలు హర్తాల్‌లు నిర్వహించినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులోవున్న సమయంలో వర్గ వైషమ్యాలు లేదా అనుచిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలు సత్యదూరం అయిన వాస్తవాలను సోషల్ మీడియా లోగాని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇచ్చినా, పోస్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ అయిన ట్విట్టర్, వా ట్స్ అప్, ఫేస్ బుక్‌లలో పోస్ట్ చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని వీరిపైన ఐ.టి ఆక్ట్ 2000 ప్రకారం, ఐపిసి, ఎన్నికల నియామావళి ఉల్లంఘన కింద కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక కేంద్రాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నామని గతంలో జరిగిన ఉల్లంఘనల గీను పరిశీలించి ట్రబుల్ మొంగర్లను బైండోవర్ చేశామని, ఈ కేంద్రాల వద్ద పటిష్టమైన బందో బస్త్ కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు వి ఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్ర కారం ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు రక్త, నేత్రదానం చేయాలి

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్



మల్లాపూర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం, నేత్రదానం చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆర్ సి శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన నేత్రదానం, కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. త్వరలో చేపట్టబోయే రక్తదానం శిబిరం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మండల కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలతో పాటు అందజేస్తామని అన్నారు. స్వచ్ఛందంగా నేత్రదానం చేసేందుకు యువత ముందుండాలని అన్నారు. నేత్రదానం ద్వారా మరొకరికి ప్రపంచాన్ని వీక్షించే అవకాశం కల్పించిన వారిని అవుతామని అన్నారు. చనిపోయిన తర్వాత కూడా మన కండ్లు సజీవంగానే బతికి ఉంటాయని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆర్సి శివ శ్రీనివాస్ ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని, రీజియన్ సెక్రెటరీ రుద్ర రాంప్రసాద్ దుబాయ్ పర్యటన ఇరువురు ముగించుకొని స్వదేశానికి తిరిగి రాగా వారిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్.సి. శివ శ్రీనివాస్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు మార్గం రాజేశ్వర్, మహమ్మద్ రఫీ, ముత్యాల రమేష్, పుప్పాల మహేష్, మోర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కర్ టు ఓనర్ విషయంలో కాలయాపనపై సిఎం సమాధానం చెప్పాలి

- పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): వర్కర్ టు ఓనర్ విషయంలో జరుగుతోన్న కాలయాపన విషయమై ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం చెప్పాలని వపర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బివై నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే వస్త్ర పరిశ్రమకు పేరుగాంచి అత్యధిక పవర్లూమ్ కార్మికులు పనిచేస్తున్న సిరిసిల్లలో ప్రభుత్వం కార్మికులను యజమానులను చేస్తామని ప్రతి కార్మికునికి నాలుగు సాంచెలు , వర్క్ షెడ్ నిర్మించి ఇస్తామని గత 10 సంవత్సరాల క్రితం హామీ ఇచ్చిన కెసిఆర్ ఆ దిశగా చర్యలు చేపట్టలేదని విమర్శించారు. 2018 నవంబర్ నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పెద్దూరు శివారులో 88 ఎకరాలు స్థలాన్ని కేటాయించి వీవింగ్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, అది ఇంత వరకు పూర్తి కాలేదన్నారు. కెసిఆర్‌కు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ కార్మికుల ఉపాధికి సంబంధించిన వీవింగ్ పార్కు నిర్మాణంపై లేదని రమణ విమర్శించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను అన్ని విధాల ఆదుకుంటామని చెబుతున్న మంత్రి కెటిఆర్‌కు వర్కర్ టు ఓనర్ పథకం కాలయాపన కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు సిరిసిల్ల కార్మికులపై నిజమైన ప్రేమ ఉంటే వెంటనే వర్కర్ టూ ఓనర్ పథకాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, 17న ప్రజా ఆశీర్వాద సభకు సిరిసిల్ల పర్యటన సందర్భంగా వర్కర్ టూ ఓనర్ పథకం విషయంపై మాట్లాడి ఎప్పటి వరకు పూర్తి చేసి కార్మికులకు అందిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలిగేటి రాజశేఖర్, బెజుగం సురేష్, మోర తిరుపతి, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను అడ్డుకుంటాం

- టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు రాజిరెడ్డి



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): ఈ నెల17 వ తేదీన సిరిసిల్లలో జరుగనున్న కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను అడ్డుకుంటామని టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్ 2 వాయిదాతో మనసు కలత చెంది ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యనే అన్నారు. హాస్టల్ లోపలికి ఏవరినీ అనుమతించని పోలీసులు విద్యార్థులపై లాఠీ చార్జి చేయడాన్ని ఖండించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న సూసైడ్ లెటర్ చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, టిఎస్పీఎస్సీ బోర్డు వైఫల్యం వల్లనే రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయని, పలువురు ఆత్మహత్యల బారి పడుతున్నారని పేర్కొన్నారు. ప్రవళిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గేషియ్ ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశఋరు. నిరుద్యోగు జీవితాలతో ఆటలాడుకుంటోన్న టిఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే రద్దు పరచడంతో పాటు క్రమపద్ధతిన పరీక్షల తేదీలను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి శ్రీని వాస్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయానికి హుస్నాబాద్ సభ నాంది

- జడ్పిటిసి సభ్యులు రవీందర్



చిగురుమామిడి, అక్టోబర్ 15, (మనం న్యూస్): హుస్నాబాద్‌లో విజయవంతంగా జరిగిన కెసిఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ బిఆర్ఎస్ ఘన విజయానికి నాంది పలుకనుందని చిగురుమామిడి జడ్పిటీసి సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్‌లో జరిగిన బహిరంగ సభకు మండలం నుంచి వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు స్వచ్ఛంధంగా తరలివచ్చినట్లు తెలిపారు. మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే సతీష్ కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిల్లా వెంకటరెడ్డి, సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు కొత్తూరు సంధ్య రమేష్, చాడ వేణు మాధవ్ రెడ్డి, నల్లాల రాజేందర్ రెడ్డి ,గడ్డం అనిల్ కుమార్, మోర కొమురయ్య, మైలారం చంద్రయ్య, పాండవుల సంపత్, నీల శ్రీనివాస్, జీడి మహేందర్, మామిడి రాజేశ్వరి, దొడ్ల విజయ, పరిపాటి రవి, సంగెం శ్రీలత, వేల్పుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరెపల్లి మోహన్‌కు ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



మానకొండూరు, అక్టోబర్ 15, (మనం న్యూస్): ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌కు బిజెపి శ్రేణులు ఆదివారం ఘన స్వాగతం పలికాయి. బిజెపిలో చేరిన అనంతరం మొదటి సారిగా నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలుకుతూ అంబేద్కర్ విగ్రహం నుండి పల్లె మీది చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో బిజెపి అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర ,కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సిద్ధిపేట కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొలిపాక రాజు, మానకొండూర్ శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఏనుగు అనిల్, సుగుర్తి జగదీశ్వర చారి, నగునూరి శంకర్, దోనే అశోక్, నాగసముద్రల సంతోష్, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోజి రెడ్డి, నియోజకవర్గ సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఫారం అందుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ అభ్యర్థులు



మంచిర్యాల, అక్టోబర్ 15, (మనం న్యూస్ ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి బరిలో నిలువనున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు ఆదివారం సిఎం కెసిఆర్ బి ఫాంలను అందించారు. చెన్నూర్ నియోజకవర్గం అభ్యర్థిగా ఎమ్మెల్యే బాల్క సుమన్, కోనేరు కోనప్ప(సిర్పూర్ కాగజ్ నగర్), జోగురామన్న (ఆదిలాబాద్), ఏ.ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్) నడిపెల్లి దివాకర్ రావు (మంచిర్యాల), కోవా లక్ష్మి (ఆసిఫాబాద్) భుక్య జాన్సన్ నాయక్ (ఖానాపూర్) బి-ఫారాలు అందుకున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యక్తిగత పనుల కారణంగా సమావేశానికి హాజరుకాకపోవడంతో బిఫారం తీసుకోలేదు.



## చెలరేగిన రెహ్మానుల్లా.. ఇంగ్లండ్ ముందు పోరాడే లక్ష్యం!

న్యూఢిల్లీ: వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా ఇంగ్లండ్తో జరుగుతున్న మ్యాచ్లో అఫ్ఘనిస్థాన్ 285 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. అఫ్ఘాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్(57 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సలతో 80), ఇక్రామ్ అలిఖిల్(66 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 58) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్థాన్ 49.5 ఓవర్లలో 284 పరుగులకు కుప్పకూలింది. చివర్లో రషీద్ ఖాన్(22 బంతుల్లో 3 ఫోర్లతో 23), ముజీబ్ ఉర్ రెహ్మాన్(16 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సో 28) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(3/42) మూడు వికెట్లు తీయగా.. మార్క్ వుడ్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. లియామ్ లివింగ్స్టోన్(1/33), జోరూట్(1/19)తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన అఫ్ఘనిస్థాన్కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఓపెనర్లు రెహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీమ్ జద్రాన్ ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఇబ్రహీమ్ నెమ్మదిగా ఆడినా గుర్బాజ్ బౌండరీలతో చెలరేగాడు. దాంతో అఫ్ఘాన్ పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 79 పరుగులు చేసింది. ఆ వెంటనే గుర్బాజ్ 39 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

114 పరుగులతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీ ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన రెహ్మాత్ షా(3) రషీద్ స్టంపౌట్ చేయగా.. ఆ మరుసటి బంతికే విధ్వంసకర బ్యాటింగ్తో సెంచరీ దిశగా దూసుకెళ్తున్న రెహ్మానుల్లా గుర్బాజ్ రనౌటయ్యాడు. అజ్మతుల్లా ఓమార్జె(19)ను లివింగ్ స్టోన్.. కెప్టెన్ హష్మతుల్లాను జోరూట్ క్లీన్ బౌల్ చేయడంతో అఫ్ఘాన్ 174 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఇక్రమ్ అలిఖిల్ పరుగులు రాబట్టాడు. మహమ్మద్ నబీ(9) విఫలమైనా.. రషీద్ ఖాన్(23)తో కలిసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారీ షాట్ ఆడే క్రమంలో రషీద్ వెనుదిరిగినా.. ముజీబ్ ఉర్ రెహ్మాన్తో కలిసి 8వ వికెట్కు 44 పరుగులు జోడించాడు. అలిఖిలిని టోప్లీ ఔట్ చేయగా.. ముజీబ్ను మార్క్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. చివరి ఓవర్లో నవీన్ ఉల్ హక్ రనౌటవ్వడంతో అఫ్ఘాన్ ఇన్నింగ్స్ ముగిసింది.

## అందుకే అంపైర్‌కు కండలు చూపించా



అహ్మదాబాద్: ఫీల్ అంపైర్ అడగడంతోనే కండలు చూపించానని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా పాకిస్థాన్ శనివారం జరిగిన మ్యాచ్లో టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. మెగా టోర్నీలో పాకిస్థాన్‌పై తమ ఆధిపత్యాన్ని 8-0కు పెంచుకొని అష్ట దిగ్భంధం చేసింది. రోహిత్ శర్మ (63 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సలతో 86) విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా విజయం సులువైంది. డీప్ బ్యాక్వర్డ్ స్క్వేర్ లెగ్, వైడ్ లాంగాన్, మిడాన్, కవర్స్, స్క్వేర్ లెగ్, డీప్ మిడ్ వికెట్.. దిశల్లో రోహిత్ శర్మ బాదిన సిక్సు ఆకట్టుకున్నాయి. విధ్వంసకర బ్యాటింగ్‌తో 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ అనంతరం అంపైర్కు కండలు చూపిస్తూ సంబరాలు చేసుకున్నాడు. నవ్వుతూ అంపైర్కు కండలు చూపించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. మ్యాచ్ అనంతరం ఇదే విషయంపై వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశ్నించగా.. రోహిత్ శర్మ అసలు కారణాన్ని వెల్లడించాడు. 'భారీ సిక్సర్లను చూసి ఆశ్చర్యపోయిన అంపైర్.. ఇంత అలవోకగా ఎలా కొడుతున్నావని అడిగాడు. నీ బ్యాట్లో ఏం ఉందని పరిశీలించాడు. ఇందులో ఏమో ఉందని సందేహించాడు. నేను వెంటే బ్యాట్లో ఏం లేదని నా కండ బలమని చెప్పాను'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ బాబర్ ఆజామ్(58 బంతుల్లో 7 ఫోర్లతో 50), మహమ్మద్ రిజ్వాన్(69 బంతుల్లో 7 ఫోర్లతో 49) మినహా అంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(2/19), మహమ్మద్ సిరాజ్(2/50), హార్దిక్ పాండ్యా(2/34), కుల్దీప్ యాదవ్(2/35), రవీంద్ర జడేజా(2/38) రెండేసి వికెట్లు తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 30.3 ఓవర్లలో 3 వికెట్లకు 192 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. రోహిత్ శర (63 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సలతో 86) తృటిలో శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది రెండు వికెట్లు తీయగా.. హసన్ అలీ ఓ వికెట్ తీసాడు.

## ఇది ఐసీసీ టోర్నీలా లేదు.. పాకిస్థాన్ కోచ్ అసహనం!



అహ్మదాబాద్: వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా భారత్తో జరిగిన మ్యాచ్ ఐసీసీ ఈవెంట్లో జరిగినట్లు లేదని పాకిస్థాన్ కోచ్ మిక్కీ ఆర్థర్ అన్నాడు. ఓ ద్వైపాక్షిక సిరీస్లో జరిగిన మ్యాచ్లానే అనిపించిందన్నాడు. బీసీసీఐ సొంత కార్యక్రమంగా ఈ మ్యాచ్ తలిపించిందని ఆర్థర్ విమర్శలు గుపించాడు. శనివారం అహ్మదాబాద్ వేదికగా ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్థర్.. బీసీసీఐ తన అక్కసును వెళ్లగక్కాడు. 'ఈ మ్యాచ్ ఐసీసీ ఈవెంట్లో జరిగినట్లు అనిపించలేదు. బీసీసీఐ సొంత కార్యక్రమంలా ఉంది. ఇది చెప్పకపోతే నేను అబద్ధం ఆడినట్లే. ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్ ఆడినట్లు ఉంది. మ్యాచ్ సందర్భంగా ఏ దశలోనూ అభిమానులు, నిర్వాహకుల నుంచి పాకిస్థాన్ జట్టుకు మద్దతు లభించలేదు. భారత్కు సంబంధించిన పాటలే మ్యాచ్ మొత్తం వినిపించాయి. కనీసం ఒక్కసారి కూడా 'దిల్ దిల్ పాకిస్థాన్' మ్యూజిక్ను విన లేదు. ఇది కూడా మా జట్టు ఓటమికి ఓ కారణం. కానీ, అదే ప్రధాన కారణమని మాత్రం చెప్పను. ఎందుకంటే మా ప్రణాళికలను అమలు చేయడంలో విఫలమయ్యాం. మా ఆటగాళ్ల ప్రదర్శన తీవ్ర నిరుత్సాహపరిచింది. ఇంకాస్త దూకుడుగా ఆడాల్సింది. ఈ తప్పిదాలను సరిచేసుకొని తదుపరి మ్యాచ్లో సత్తా చాటుతాం.' అని ఆర్థర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్కు లక్షా 10 వేల మంది హాజరవ్వగా.. 99 శాతం భారత అభిమానులే ఉన్నారు. ఐసీసీ ఈవెంట్లా లేదని వ్యాఖ్యానించిన మిక్కీ ఆర్థ పాకిస్థాన్ దిగ్గజ పేసర్ వసీమ్ అక్రమ్ మండిపడ్డాడు. ఎందుకు ఓడిపోయామో చెప్పకుండా ఈ చెత్త వ్యాఖ్యలు ఎందుకని విమర్శించాడు. 'ఆర్థర్ ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేశాడో అర్థం కావడంలేదు. కుల్దీప్తో పాటు ఇతర భారత బౌలర్ల బౌలింగ్ను ఎదుర్కొనేందుకు పాకిస్థాన్ వద్ద ఉన్న ప్రణాళికలు ఏంటి? అదే మేం వినాలనుకుంటాం. అంతేకానీ, చెత్త విషయాలు మాకు అనవసరం. అవి చెప్పలేకపోతే జట్టును వదిలి వెళ్లు. గెలుపోటములు సహజమే. కానీ, ఎందుకు ఓడిపోయామనేది తెలుసు కోవాల్సిన అవసరం ఉంది.ఆ తర్వాత సరిదిద్దుకోవాలి'' అని అక్రమ్ ఘాటుగా విమర్శించాడు.

## 'పాకిస్తాన్ బ్యాటర్‌ని అలా అవుట్ చేశా..' సీక్రెట్ బయటపెట్టిన సిరాజ్..!




భారత్, పాకిస్తాన్ మ్యాచ్లో భారత బౌలర్లు సూపర్ బౌలింగ్‌తో అదరగొట్టారు. పాక్ ఇన్మామ్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ను అవుట్ చేసిన సిరాజ్.. ఇండియాకి బ్రేక్ త్రూ ఇచ్చాడు. అయితే షఫీక్ను తాను ఎలా అవుట్ చేసింది, దాని కోసం ఎలాంటి సీక్రెట్ ప్లాన్ వేసింది సిరాజ్ వివరించాడు. పాకిస్తాన్తో మ్యాచ్లో తన బౌలింగ్ గురించి వివరించిన సిరాజ్.. 'కొత్త బంతి చేతికి రాగానే ముందుగా స్వింగ్ అవుతుందో లేదో చూడాలి. అప్పుడే ఏ లైన్లో, ఏ లెంగ్త్‌తో బౌలింగ్ చేయాలో అర్థమవుతుంది. పెద్ద టోర్నీ కాబట్టి ఈ మధ్యలో బ్యాట్స్మెన్ కొన్ని బౌండరీలు కూడా బాదుతారు. కానీ ఒక్కసారి లైన్ అండ్ లెంగ్త్ అందుకోగలిగితే.. బ్యాట్స్మెన్ను ముప్పతిప్పలు పెట్టొచ్చ'ని చెప్పుకొచ్చాడు.

ఇక అబ్దుల్లా షఫీక్ను ఎలా మాయ చేసింది వివరిస్తూ.. 'అబ్దుల్లా షఫీక్ వికెట్ ప్లాన్ ప్రకారం తీశాం. దీని గురించి రోహిత్ భాయ్తో ముందే మాట్లాడాను. ఆ తర్వాత షఫీక్కి ఓ బౌన్సర్ వేశాను. ఆ తర్వాత రోహిత్ భాయ్‌తో మళ్లీ మాట్లాడాను. ఇది చూసిన అబ్దుల్లా.. నేను మళ్లీ బౌన్సర్ వేస్తానని అనుకున్నాడు. దాంతో బ్యాక్‌ఫుట్‌కి వెళ్లాడన్నా'డు. అయితే అతడికి షాకిస్తూ తాను బౌన్సర్ కాకుండా గుడ్ లెంగ్త్ డెలివరీ విసిరానని, బంతిని అంచనా వేయడంలో ఫెయిల్ అయిన అబ్దుల్లా.. వికెట్ల ముందు దొరికిపోవడంతో ఫస్ట్ బ్రేక్త్రూ దొరికిందని సిరాజ్ తన సీక్రెట్ ప్లాన్ను వివరించాడు. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్లో సిరాజ్ 8 ఓవర్లలో 50 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. సిరాజ్ తీసిన వికెట్లలో ఓపెనర్ అబ్దుల్లాతో పాటు పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ (50) కూడా ఉన్నాడు. బాబర్ను కూడా ఇలానే బుట్టలో వేసుకుని క్లీన్ బౌల్ చేశాడు. సిరాజ్ను పక్కన పెడితే మిగిలిన భారత బౌలర్లలో బుమ్రా, జడేజా, హార్దిక్, కుల్దీప్లు కూడా తలా రెండు వికెట్లు తీసుకున్నారు.




## డెవిల్ నుంచి మాళవిక నాయర్ ఫస్ట్ లుక్ రిలీజ్..!

బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నందమూరి కల్యాణ్రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి నవీన్ మేడారం దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్.. నెట్టింట వైరల్ హల్ చల్ చేస్తోంది. అయితే ఈ మూవీ నుంచి కొన్నాళ్లుగా ఎలాంటి అప్డేట్స్ రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కొత్త న్యూస్ ఎప్పు డొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం నయా అప్డేట్ బయటకు వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మాళవిక నాయర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ మూవీలో మాళవిక నాయర్ మణిమేఖల అనే రాజకీయ నాయకురాలి పాత్రలో నటిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో పీరియాడిక్ స్పై థ్రిల్లర్గా ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సిని మాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇక ఈ సినిమాకు నవీన్ మేడారం దర్శకత్వం వహించాడు. అయితే అనూహ్యంగా రీసెంట్‌గా రిలీజైన పోస్టర్లలో ఆయన పేరు కనిపిచండం లేదు. ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్న అభిషేక్ నామా పేరు దర్శకుడిగా కనిసిస్తుంది. ఇక దీనిపై ట్విట్టర్లో పెద్ద చర్చలే జరుగుతున్నాయి.







మనం సినిమా
manamcinema



## నా అన్వేషణ.. నవీన్ పొలిశెట్టి ఇమిటేషన్‌కు నెటిజన్లు ఫిదా

నటుడు నవీన్ పొలిశెట్టి తన టాలెంట్తో ప్రేక్షకులను మరోసారి ఫిదా చేశారు. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ప్రమోషన్స్‌లో భాగంగా తెలుగు ట్రావెలర్ నా అన్వేషణ.. అన్వేష్‌ను ఇమిటేట్ చేశారు. అన్వేష్ మాదిరిగా ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడిన నవీన్.. ప్రతిఒక్కరూ 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వీక్షించాలని చెప్పారు. అలాగే, మంచిగా చదువుకుంటే జీవితంలో వృద్ధి చెందొచ్చని అన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఆయన తాజాగా షేర్ చేశారు. నవీన్ ఇమిటేషన్కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 'సూపర్', 'ఇమిటేషన్ అదిరింది' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నవీన్ పొలిశెట్టి, అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'. మహేశ్‌బాబు దర్శకుడు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది నిర్మితమైంది. సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అంతటా మంచి టాక్ అందుకుంది. అనుష్క - నవీన్ యాక్టింగును ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది.

## లంగావోణిలో శ్రీలీల స్టెప్పులు అదరహో

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలకృష్ణ పక్కా తెలంగాణ యాస, భాషలో అలరించబోతుంది. భగవంత్ కేసరి గ్లింప్స్, టీజర్, ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. భగవంత్ కేసరి సెకండ్ సింగిల్ ఉయ్యాలో ఉయ్యాలా పాటకు మంచి స్పందన వస్తోంది. భగవంత్ కేసరి గ్రాండ్ ప్రెస్‌మీట్లో తాజాగా ఇదే పాటకు బాలయ్య, శ్రీలీల స్టేజీపై డ్యాన్స్ చేసి స్పెజ్ ఇచ్చారు. ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో బాలయ్య, లంగావోణిలో శ్రీలీల వేసిన స్టెప్పులు అదరహో అనిపిస్తున్నాయి. ఉయ్యాలో ఉయ్యాలా నా ఊపిరే నీకు ఉయ్యాలా.. అవుమల్లా అవుమల్లా గీ చేతుల్ల నిను మొయ్యాలా.. అంటూ తెలంగాణ ఫ్లేవర్తో బాలకృష్ణ, శ్రీలీల మధ్య సాగుతున్న పాట అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను ఎస్పీ చరణ్ పాడారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన గణేశ్ ఆంథెమ్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. వహిస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోండగా.. పెండ్లి సందడి ఫేం శ్రీలీల కీ రోల్ పోషిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్‌లో బాలకృష్ణ తెలంగాణ యాసలో ఊరమాస్ డైలాగ్స్ చెబుతూ అదరగొట్టేస్తున్నాడు. భగవంత్ కేసరి అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీని ఓవర్‌సీస్‌లో పాపులర్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ హౌజ్ సరిగమ సినిమాస్ విడుదల చేయనుంది. అక్టోబర్ 18న యూఎస్‌ఏలో గ్రాండ్‌గా ప్రీమియర్స్ ఉండబోతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.